Regd No. M. 3289 విడిపత్రిక అణా 108 [illegible] SECUNDERABAD. Regd No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 10245 జులై ౨౬ వ తేది ౧౯౩౭ సోమవారము అర్థసం॥ చందా ౩

సంపుటము ౧౧ — త్రూపుబజారు హైదరాబాదు - దక్కన్ — సంచిక ౨౩

శా. శ. ౧౮౫౯ == శ్రీ ఈశ్వర సం॥ ఆషాఢ బ॥౩ సోమవారము == ౧౩౪౬ ఫ.

౧. ధర్మపోలి (Tharmapole)

ధర్మపోలి యుద్ధమును ఆయుద్ధములో తన ౩౦౦ సహచరులతో బలియైనట్టి లియోనిడాసును (Leonidas) పాశ్చాత్య దేశములందెల్లడను విద్యావంతుల లోనెరుగనివారు లేరనవచ్చును. లియోనిడాసు అతని ౩౦౦ అనుచరులును దేశసంరక్షణార్థమై ఆత్మ బలిదానము (Selfsacrifice) చేసినందున ఆదర్శ పురుషులైపోయిరి. ధర్మపోలివంటి యుద్ధము లెందైన జరిగిన ధర్మపోలీయని సుపమానముగా గ్రహింపబడుచుండును. ఈ యుద్ధవిశేషముల ను కొన్నిమాటలలో తెలుపుదును.

యూరోపుఖండములోని గ్రీసు దేశము బహుపురాతన కాలములో మంచి నాగరికత పొందిన దేశముగా ప్రసిద్ధికెక్కినట్టిది. ఆదేశములో స్పార్టా, ఏథెన్సు నగరములు సుప్రసిద్ధములు. ఆసియా ఖండముయొక్క పశ్చిమభాగమందు గ్రీసు దేశమునకు సమీపమునయుండునది పర్షియా (పార్సీల) దేశము. ఈ పర్షియాదేశముకూడ ప్రాచీనకాలములో గొప్పనాగరిక సామ్రాజ్యముని ప్రసిద్ధిగాంచియుండెను. ఆదేశపు చక్రవర్తులు హిందూస్థానము సరిహద్దులవరకు రాజ్యములు గెలిచి మహాసామ్రాజ్యము స్థాపించియుండిరి. క్రీస్తుశకము పూర్వము ౪౮౦ సంవత్సర ప్రాంతమునందు అనగా నేటికి ౨౪౧౭ ఏండ్లనుముందు పర్షియాదేశమును జర్క్సిస్ (Xerxes) అను చక్రవర్తి పరిపాలన చేయుచుండెను. అతడు సామ్రాజ్యకాంక్షచే ప్రబలసైన్యముతో గ్రీసుపై దండెత్తిపోయెను. గ్రీసుదేశమున ఉత్తరభాగమందుండు థెసలీపై మొదటదండెత్తెను. అతనినెదుర్కొనుటకు గ్రీకులు ౧౦౦౦౦ సైన్యము మాత్రమే సమకూర్చుకొనగల్గిరి. ఆసందర్భములో జర్క్సిస్ సైన్యమును దక్షిణమునకు రాకుండ నిట్టుట్టకొన్ని [illegible] "లియోనిడాస్" అను వీరునినియంపిరి. పారసీకుల సైన్యమునా [illegible] [illegible] లిపోయిరి. కాని లియోనిడాసు తన ౩౦౦మందితో ధర్మపోలికొండ [illegible] గంటలవరకు [illegible] సైన్యమును [illegible]. కాని ఆపోరులో అందరు [illegible]. లియోనిడాసుయొక్కయు అతని ౩౦౦మంది [illegible] యొక్కయు బలిదానము [illegible]. ధర్మపోలియను చిన్నకనుమ చారిత్రక ప్రసిద్ధిగాంచెను.

హిందూస్థానములో ఇట్టిధర్మపోలీ యుద్ధములు [illegible] జరిగినవి, కాని పాశ్చాత్యప్రపంచమున [illegible] కూడ [illegible]. భారతీయులలో [illegible] చరిత్రలుగాని, [illegible] తెలియదే తెలియునప్పుడు [illegible] తెలుపలేదు?

ఇందువలననగా కొన్ని [మాత్రమే] హైందవ ధర్మపోలీలను పాఠకుల జ్ఞాపకార్థముగను, భారతీయుల యాదర్శార్థముగను సంక్షిప్తము గా వ్రాయుచున్నాను.

హైందవ ధర్మపోలీలు

శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు

౨. గోరా

ఇంచుమించు ౬౫౦ సంవత్సరములక్రిందటి, చిత్తోడ్ ముట్టడినిగురించిన చరిత్ర ఇప్పుడు చాలమందికి తెలియును. చిత్తోడ్ రాజగు భీమసింగుభార్య పద్మినీదేవి. అపురూప సౌందర్యవతి. ఈవార్త వినినప్పటినుండి ఢిల్లీరాజగు అల్లావుద్దీన్‌కు తహతహ యెక్కువైనది. ఆవిపరితకాముకుడు చిత్తోడును ముట్టడించెను. చాలకాలమైనను కోట తనవశముకాకపోయెను. పద్మినిదేవిని చూచియైనపోదునని తలచెను. కుదకు ఆమెప్రతిబింబము నద్దములోనైనను చూపరా! అనెను. అతిప్రయత్నముపై రాజపుత్రులు సమ్మతించిరి. రాజపుత్రజాతియుద్ధధర్మములెరిగిన జాణకాన అల్లావుద్దీన్ ఏకాకిగా నగరము ప్రవేశించెను. పద్మిని ప్రతిబింబమును తెప్పనాల్పక చూచెను. "నేనుమిమ్ములను నెట్టునమ్మివచ్చితిని మీరును అట్లేనన్నునమ్మరా? నాఆతిథ్యము స్వీకరింపరా" అని భీమసింగు చేతులుపట్టి ప్రార్థించెను. భీమసింగు అంగీకరించెను. అల్లావుద్దీన్ భీమసింగుతో తన శిబిరము చేరినవెంటనే అతనినిబంధించి "నీపద్మినినిచ్చి నాకొక్కట్టి మనుము. లేకున్న నీతలను కోటపై వ్రేలాడగట్టెదను" అని గర్జించి కట్టించెను.

మోసము! కపటము! ద్రోహము!! రాజపుత్రులు నిరాశకలుపొందిరి. ప్రతిరయుక్తి చేసిరి. పద్మినిదేవి తనచెలికత్తెలతో వచ్చుచున్నదని వార్తపంపిరి. అల్లావుద్దీన్ పొంగిపోయెను. పెండిపోయినకొరకు ప్రతిపక్షము నిరీక్షించుచుండెను. కొంతకాలములోనే గడీనుండి కొన్ని పల్లకీలు బురఖాలతో బయలుదేరి మొగలశిబిరము చేరెను.

[illegible] పల్లకీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ... [illegible] [illegible]. కాని ఎంతకాలము? ఇంచుమించు అందరు రణభూమి నిపడిరి. భీమసింగు తప్పించుకొనిపోయెను. అల్లావుద్దీన్‌కు పద్మిని దొరకకపోయెను. పిదపకొన్నిరోజులకు భయంకరకోలాహలము చేసిపోయిరి. "బాదల్" బాలుడు అతిని [illegible]

వాళ్ళిమున్నడు. ప్రతిపక్ష భయంకరముగా పోరుము ఆనేకగాయములచే మూర్ఛాదశలో చిత్తోడును చేరుకొని తనపినతల్లి—గోరాభార్యని యర్ధాంగి రొమ్ముటనిలిచెను. ఆవీరనారికియు ధారమునప్పుడిదెను. తననాథుడు రాలేదు.

తప్పక పాలించినికి అమరుడయ్యెనని గ్రహించెను. చెంపలైనావోవలేదు. ఒక కన్నీటి చుక్కయైనను రాల్చలేదు. నిహార మందహాసముచేయుచు "బిడ్డా, బాదల్! మీచిన్నాయనగారు యుద్ధ మెట్లు చేసిరి. నాలుగుమాటలలో చెప్పి నాకుసంతృప్తి కలిగించుము. వారిని కలుసుకొనుటలో నేనాలస్యము చేయరాదుకదా! తెలుపుము. త్వరగా తెలుపుము" అని ప్రశ్నించెను.

బాదల్ ఇట్లుపలికెను.

"అమ్మా! ఎన్నడునులేని అనుమానము నీకి నాడు కలుగునా? మాపినతండ్రి సేనయను పీను కోడు పిరికివాడు. అతడొక్కడే నాటిమందికిపైగా అరిలగా నావిరిచెయ్యను. అతనిచుట్టే యుద్ధరంగముండెను— మంచి మంచి సర్దారులు, సుల్తానుబంధువులు అతనిని చుట్టియుండిరి. అందరిని హతమార్చుచు శరీరమంతయు గాయములతోనిండి అవయవములు ఛేదింపబడుచుండినను తుదిదశవరకు ఒక అఫ్గాన్ సర్దారుని తల నెగురమొట్టి వానిమొండెముపై తలగదిగా ఇరువిరుల తనపవశగా చేసికొని దీర్ఘనిద్రనుపొందెను" "ధన్యాస్మి! ధన్యాస్మి! నాథా! ఇదేమియు ఆలస్యము చేయను. నా యానందమునకు మేరలేదు! నాయనా బాదల్! [illegible] [illegible] [illegible] చేయుము" అని దీవించుచు అగ్నిలోపడి "సతి" యాయ్యెను.

౩ అమరసింహ రాథోడ్

౩౦౦ ఏండ్లక్రిందటి [illegible] [illegible] [illegible] అమరసింహ రాథోడు. ఇతడు [illegible] [illegible] మహాప్రచండుడు. అందుచేతనే ఇతని తండ్రి రాజ్యమునుండి వెడలగొట్టెను. అకాలమందు ఢిల్లీ సామ్రాజ్యచక్రవర్తియగు షాజహానుని దర్బారులో అమరసింహ [illegible] ఇతని ప్రతాపక్రమమునకు మెచ్చి షాజహాను నాగౌరు జాగీరుగానిచ్చి దర్బారులో గొప్పపదవి నిచ్చెను. షాజహాను బావమరిదియగు సలాబత్ ఖానుకును అమరసింహునికిని మనస్పర్థలేర్పడెను. సలాబతు సమయముకొరకై వేచియుండెను. అమరసింహునికిని బికానీరురాజుకును ఒక జాగీరునిమిత్తమున వివాదము కలుగగా షాజహాను సలాబత్ ఖానునే పరిష్కర్తగా నియమించెను. సలాబతు ఆజ్ఞ

[illegible] [illegible] తీర్పుచెప్పెను. [illegible] అమరసింహుని [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] చెప్పుచుండగనే [illegible] [illegible] [illegible] [illegible] అమరసింహుని [illegible] రుపభంచెను.

"[illegible] [illegible] [illegible] నాతో ఇదిగో ఇప్పుడే [illegible] చెల్లింతును" అని [illegible] రాథోడు తనచేతి [illegible] కరవాలముతో నిష్ఫూరముగా ఆట్టనుండి సలాబతుఖానును పొట్టపొడిచెను. కోలాహలముతో నిండిన [illegible]. [illegible] కండ్లనుండి [illegible] [illegible] మండలించెను. "నీకును ఆదేమార్గము చూపెదనా" అని రాజపుత్రవీరుడు హుంకరించెను.

(౨ వ పేజి మొదటికాలం చూడుడు)

దేశ సంరక్షణార్థము లియోనిడాస్, అతని ౩౦౦ అనుచరుల ఆత్మబలిదానము పాశ్చాత్యవాసుల కాదర్శప్రాయము: వీరి క్రీడారంగమగు ధర్మపోలీయను చిన్నకనుమ చారిత్రక పుణ్యక్షేత్రము. పాశ్చాత్య విజ్ఞానమునకు మూలస్థానమగు గ్రీసు దేశమున స్పార్టా, ఏథెన్సు ప్రసిద్ధనగరములు. పర్షియా చక్రవర్తియగుజర్క్సిస్ సామ్రాజ్య కాంక్షాపరుడై, నేటికి ౨౪౧౭సం॥లకు పూర్వము గ్రీసుపై దండెత్తెను. శత్రువును గ్రీసువారు పరాభవించుటకు ప్రయత్నించిరి. లియోనిడాస్ వారిలో నొకరు. ధర్మపోలీవద్ద శత్రుసైన్యము నతిడాపగలిగెను.

మన దేశమునందిట్టి ధర్మాపోలీ యుద్ధము లనేకములు జరిగినవి. లియోనిడాస్‌కుమించిన త్యాగవీరులనేకులు దేశమునకు ప్రాణము లర్పించిరి. కాని వారి దివ్యనామములింకను ప్రకటితము గాకయున్నవి. ఆ మహావీరుల, త్యాగమూర్తుల చరిత్రాధ్యయనము మనకత్యవసరము. శ్రీసురవరము ప్రతాపరెడ్డిగారావీరాగ్రేసరుల చరిత్ర విశదపరచ నిశ్చయించిరి. ఆ త్యాగమూర్తుల చరిత్రలు ప్రకటించుటకు గర్వించుచున్నాము.

—సంపాదకుడు

హైందవధర్మ పోలీలు

(మొదటిపేజి తరువాయి)

సకల హిందూస్థాన చక్రవర్తికి అతివినయముతోనే సర్దారులందరును ఇంతటి యపచారమా! అందరును కత్తులు ఝళిపించుచు రాజపుత్రుని పై బడిరి. వారతనిపై పడుచుండగనే అమరసింహుడు నాలుగుదిక్కుల అంచులు వేయుచు అందరిని కొన్ని నిముషములలోనే నేలకూల్చెను. చక్రవర్తికి భరింపరాని యాగ్రహము కలిగెను. "శిక్షించిపట్టుడు లేకున్న చంపుడు" అని తన యంగరక్షకభటవర్గమునకు ఫర్మాను ఇచ్చెను. అందరును చుట్టుముట్టిరి. కాని అమరసింహుడు ధైర్యం తరుగుచలించక తన ఖడ్గమును మెరుపుతీగవలె నలుదిక్కుల త్రిప్పుచు త్రిప్పుతిప్పునకు నొక్కొక్కరిని మట్టుపెట్టుచు వచ్చెను. ఇక ఎదిరించువారు లేరు. చక్రవర్తి తక్తుపై గజగజ వణకుచుండెను. రాజపుత్రసింహము ఒక్కగంతుతో పాదుషా సింహాసనము పైపడెను. పాదుషా కింకర్తవ్యబుద్ధితో పలాయితుడై తన జనానాలో పడకటింటికి తల దాచుకొనెను.

అప్రతిహతవిక్రముడగు అమరసింహుడు సింహాసనమువలెనే రక్తరంజితమైన దర్బారురంగమున వీరవిహారము చేయసాగెను. చావక మిగిలిన భటులు కుందేళ్లవలె మూలమూలలందు ఒదిగియుండిరి. గంభీరముగా ప్రశాంతముగా నతడు కోటదాటి ఇల్లుచేరుకొనెను.

మరునాడు మరల దర్బారు. ప్రాతవజీరుస్థానములో క్రొత్తవజీరు. వారిముందు నొక అరల "బీడా" బంగారు తట్టలో నుంచినారు. అమరసింహుని తలను కోసికొనివచ్చు వీరుడే ఆబీడాను తీసికొనవలసియుండెను. వజీర్లు, సర్దార్లు ఒకరిమొకరు మొగములు చూచుకొని అందరును తలవంచుకొనిరి.

"నాదర్బారులో అందరును గాజులు తొడుగుకొన్నవారేనా"

అంతయు నిశ్శబ్దము

"మీరందరును నపుంసకులేనా"

ఎవ్వరును తలయెత్తలేదు.

"ఇంతమందిలో నొక్కడైనను మగవాడు లేకపోయెగా" అని పాదుషా వాపోయెను.

తుదకు "అర్జున్" అనువాడు బీడాపైచేయిపెట్టెను.

"అర్జున్! అర్జున్! అమరసింహునికి బావ. నీవు చాలనివాడవు. నీసాహసమునకు మెచ్చితిని. కాని నీబుద్ధియుక్తులనుబట్టి నీకుమరల బీడాను విడిచిపెట్ట ననుమతియిచ్చుచున్నాను" అని పాదుషా పలికెను.

"చిత్తము, హుజూర్. నాకేమియు భయము లేదు. అనుజ్ఞనొసగుడు"

అర్జున్ బావమరదియైనను అమరసింహునిపై చాలకాలము నుండి ఈర్ష్యాళువై యుండెను. అర్జున్ చల్లగా బావగారి యింటికరిగి చక్రవర్తికిని నీకును సంధి చేయుదునని బహువిధముల ప్రార్థించి యొప్పించి యమరసింహుని తనవెంట కోటకు పిలుచుకొనిపోయెను. అభిమానియగు అమరసింహుడు చక్రవర్తికి వంగిసలాము కొట్టడని అర్జున్ ముందే ఆలోచించికొని చక్రవర్తి యెదుట ద్వారము చిన్నదిగా యేర్పాటు చేయించియుండెను.

"నేను ఈ ద్వారములో వంగిపోను" అని అమరసింహుడు నిరాకరించెను.

"అట్లైన కాళ్లుముందు లోపలికి పెట్టి రమ్ము" అని అర్జున్ ఉపాయము చెప్పెను.

"అదియొకవిధముగా అవమానమే" అనుచు అమరసింహుడు ముందు కాలుపెట్టి సగము శరీరము ప్రవేశపెట్టగనే ద్రోహియగు అర్జున్ ఆతని ఎదలో బాకు దించెను. మరణావస్థలో సహితము అమరసింహుడు నీచద్రోహిపై కత్తి విసరెను. ఆదెబ్బతో అర్జున్ ముక్కు యెగిరిపోయెను. ముక్కిడియైన అర్జున్ వీరమరణము నొందిన అమరసింహుని తలను కోసికొని పాదుషా దగ్గరకు తీసికొనిపోయెను.

పాదుషా ఈముక్కిడి చర్యలు తెలిసిన వెంటనే క్రుద్ధుడై బంధుమిత్రద్రోహులందరకు గుణపాఠముగా నుండుటకై వానిముఖమునకు మసిపూయించి గాడిదపైనెక్కించి, రాజవీథులలో ఊరేగించి తర్వాత తలగొట్టించెను.

రజస్వలానంతరవివాహము వేదసమ్మతమా?

గత ౭-౨-౩౭ తారీఖున అనంతరాయ గుప్తగారు రజస్వలావివాహము వేదసమ్మతమని పామరులను మోసపుచ్చి ధర్మమును ధ్వంసము చేయబూనినారు. సోమము మాయాంత్రప్రయోగించుటచే వీరు పుణ్యజనులనుటకు సందేహము లేదు. అధర్వణవేద మధుపర్క సంస్కారమునందు చెప్పు వివాహమునకు సమాధానము చెప్పకయే రెండమాపులను బాచి నీరుగాద్రిమించుచ పగిది వీరు, "సోమఃప్రథమః" అను మంత్రమును గురించి వ్రసగిడినారు. అనాద్యవిచ్ఛిన్న వేదశాస్త్రభావజ్ఞులగునో భ్రమింపకపోయెడివారు. పై మంత్రము రజస్వలావివాహమునకు చెప్పలేదు. చంద్రుడు, గంధర్వుడు, అగ్నిహోత్రుడు, వీరు ముగ్గురు క్రమముగా పొంది మనుష్యునకిచ్చినటులున్నది అక్కడినుండి శాస్త్రములను గురించి వ్రసగిడినారు. శ్లో॥ రోమదర్శనసంప్రాప్తే సోమోభుంక్తేతు కన్యకాం। రజోదృష్ట్వాతు గంధర్వః కుచేదృష్ట్వాతు పావకః॥ అనగా రోమదర్శన— రజోదర్శన కుచదర్శనకాలములయందు పైముగ్గురుపొంది మనుష్యునకివ్వగలరని యర్థము. రోమదర్శన కుచదర్శన మాత్రమున రజస్వలా యగుదురనుట సర్వదా అబద్ధము ప్రత్యక్షవిరోధము. ఒకేళ రజోదృష్ట్వాతుగంధర్వః అనుమాట అనుమానింతురో యేమో అక్కడ గర్భకోశములో రజోత్పత్తియని యర్థము. ఈయర్థమే వేదసమ్మతము. భ్రమించకుడు. అక్కడినుండి విజ్ఞానేశ్వరులవారినుండి ఒకశ్లోకమును సంపాదించినారు. శ్లో॥ సోమశ్శౌచం దదౌ స్త్రీణాం గంధర్వశ్శుభాంగిరం। పావకస్సర్వమేధ్యత్వం మేధ్యా వై యోషితో హ్యతః॥ దీనియర్థము వారుగ్రహించలేదు. చంద్రుడు శుచిత్వమును గంధర్వుడు మంగళవాక్కును అగ్నిహోత్రుడు పవిత్రతను క్రమేణ ఇచ్చినారు. ఆకారణముచేతనే స్త్రీలు పవిత్రులు అని యర్థము. చతుర్థపాదమునకు విజ్ఞానేశ్వరులవారి వ్యాఖ్య స్త్రియస్సర్వత్ర స్పర్శాలింగనాదిషుశుద్ధా" అనుచోట స్త్రీలు వివాహమునకు సర్వవిధముల సంపూర్ణావయవములు కలిగి వాక్పటిమలై యుండవలయునని గుప్తగారిభావము. కేవలకాముకులు రజస్వలానంతరవివాహమని నమ్మెదరు. విజ్ఞానేశ్వరులవారి యభిప్రాయమదికాదు. "మేధ్యా వై యోషితో హ్యతః" అనుటచే స్త్రీలు ఆలింగనము బాహ్యాదులందు పవిత్రులనియర్థము. "స్మృతికయానాదుష్టా పూతా పుమాన్ సా దేవతుష్యతి" అని పైవాక్యమును బలపరచుచున్నది— గాని రజస్వలానంతరవివాహమని చెప్పలేదు. తాత్పర్యము— పరాశరస్మృతి ప్రాయశ్చిత్తకాండ సప్తమాధ్యాయము రవశ్లోకము మొదలు ౯—౧౦వరకు రజస్వలావివాహమును నిషేధించుచు ప్రాయశ్చిత్తమును చెప్పుచున్నది— "యస్తాం సముద్వహేత్కన్యాం బ్రాహ్మణో మదమోహితః। అసంభాష్యో హ్యపాంక్తేయః స విప్రో వృషలీపతిః" అనగా రజస్వలానంతర వివాహము చేసుకున్నవాడు అపాంక్తేయుడు వానితో సంభాషించరాదు— వృషలీపతి యనియెడివసు— దీనినే సామవేదము బలపరచుచున్నది— సామవేద షడ్వింశబ్రాహ్మణ శాఖా ఉత్తరార్చికే ౫—౨—౫—౧ హోవా హూహూహూ గీతా అగ్న్యభావప్రకరణము, కృణుయాయాహి అగ్నిదైవముతో అభ్యర్యాయాహి సూర్యాక్షమాంసమకుమారీం సమాప్తనవభిర్వర్షైః తస్యాహానము భాజా వాయుర్దిత్యశ్చషోః పద్మాంకరోవస పూర్వాం ఇతరాణివసమేవమ్ వదద్యాదః సమాః వృషలీనచాప్తిముఖ్య ఆగాహి" దీనియర్థము— పై, అగ్ని, జల, సూర్య, చంద్రాది దేవతలారా! వివాహమునకు రెండు ముఖనేత్రములందు ప్రకాశముకలుగ జేయుడు— సంకోచపడవద్దు— యెందుకనగా ౯—౧౦ వత్సరములకన్యక నే ౧౧—౧౨ వత్సరముల స్త్రీకాదు— వృషలియని యనుకోవద్దు. అనితరవిధముగా చెప్పుచుండ గుప్తగారు వివాహమనస్త్రిముకే తలిస్తూనా పృచ్ఛించే అని బాలికా విజ్ఞానకారకగుడు— ఇక అపత్యంతో అనుమతాన్త్యర్థము ఓ పుత్రికాము దా బ్రహ్మచర్యమువలన తపోవిద్యా ధనవిశిష్టుడైన వాలభిప్రాయమును తెలుసుకున్న నిన్ను మొదటిని— గృహమందు ధనాదులు వాకిచ్చి ప్రజాసంతానము కలవాడగుము— సౌప్రజాకాము నన్ను ధ్యానించుమన్న నిన్ను మాదినాము— ఋతుకాలమునందు నారలనగర్భమును ప్రార్థించు నీవుయున్న నాతని సంభోగకాలో వరించునట్లు అధిగమించి సంతానముకలదానవగుము ఇప్పుడుండదని తేలుచున్నది— ఇక్కడమన్యా రజస్వలానంతర వివాహమును చెప్పలేదు— పై యభిప్రాయమునుబట్టి మామిత్రులు ప్రౌఢవివాహము చేయవలయునని కోరియెదరు. కాని ౭—౮—౯ సంవత్సరకన్యకలకు సృష్టిప్రకరణము ఈకాలములో తెలుసునను మాట అబాలవృద్ధులకు విదితము—

మిత్రవర్గ్యా. బ్రహ్మ, క్షత్ర, వైశ్యులు వర్తమానకాలములో కేవల విహారసుఖవిషయాసక్తులగుటచే వేదశాస్త్రములందు గంటినవి. వాటిని మనము గౌరవించుటలేదు. వాటిగౌరవము పాశ్చాత్యవిజ్ఞానకులు చేయుచున్నారు. రజస్వలాత్పూర్వవివాహమును పాశ్చాత్యులు కొనియాడుచున్నారు చూడుడు. కలకత్తా సాప్తాహిక పత్రిక శ్రీకృష్ణసందేశ. తా ౪ జూలై ౧౯౩౭ రామానుజాచారివలె రచించిన సాధుసర్వస్వ తారీఖు ౧౬—౧౦—౨౮ వ్రాయబడియున్నది. అమెరికన్ శ్రీనారాయణపిన్ శ్రీగారు హొస్పిటలు సులాను అమెరికన్ అటార్నీక్రింద అమెరికా రజస్వలా వస్తరవివాహ సర్వ్యత్తులను గురించి ప్రతికరతె నుండి భ్రష్టులైనట్లు ప్రాచ్యదేశవివాహములు వేదసమ్మతములని వ్రాసినారు. కావున మనమందరము ఏకవాక్యముకలవారమై మనవేదశాస్త్రములయొక్క యభిప్రాయములు చక్కగా తెలుసుకొని యనుష్ఠించిన ఐహికాముష్మికములు సిద్ధించగలవు మనకు మొదట పరమాత్ముడిచ్చినాడు పవిత్రమును చేయవలయును గ్రాహ్యము దాటుటకుమార్గము ననుసరించవలెను. యవనుల నవీనానుండి రజస్వలా పూర్వవివాహము చేయుచున్నారనువిషయము. ద్విజేతరుల విషయము కేవలబాల్యవివాహమున మనమెల్లరము నిరోధించుట యుక్తము. ఈ ఐహికవిషయాసక్తులై ఈనాటి వివాహము, తప్రగర్భాధానము అనుకొనుట ద్విజలక్షణము కాదు. పితరి కాయపురుగుమందిని అధర్మచ్ఛాదకు గైర్ఘ్య పూలగుడుచు పిపీలికాది బ్రహ్మపర్యంతముయీ పాహితముకోరుచుండవలయును, దీనివలననే సర్వసుఖముల ననుభవింపగలము. "స్వేస్వేకర్మణ్యభిరతస్సంసిద్ధింలభతే నరః" అనుగీతావచనమును మనోవాక్కాయకర్మలచేత యనుష్ఠించిన విశ్వకల్యాణమగును. కావున ఓ ధార్మికులారా సత్యమును గ్రహించుటకు వేదవేదార్థశాస్త్రపురాణసామాజిక మతగ్రంథము ముఖ్యములు ఇవియే ధర్మము నురక్షించుడు.

ఇట్లు
మొదరాల రామమూర్తి శర్మ

తెలంగాణా వార్తలు

సూర్యాపేట

జన్నులు యిబ్బందులు

[మా విలేఖరి]

[illegible]

న్యాయము కావలెను!

[illegible]

ఆలేరు

పాఠశాల

(మా విలేఖరి)

[illegible]

నిర్మాణము

[illegible]

వర్షములు

[illegible]

ప్రైవేటు విద్యాలయము

[illegible]

గ్రంథాలయము

[illegible]

నల్లగొండ

ఉత్సవము

(మా విలేఖరి)

[illegible]

విందు సన్మానము

[illegible]

సిరిసిల్ల

[మా విలేఖరి]

కొలమానము

[illegible]

కలరా

[illegible]

పశువ్యాధి

[illegible]

యాదగిరిపల్లె

(యాత్రికుడు)

[illegible]

[illegible]

షోరాపురము

సిటికి

[illegible]

ఘటుకేశ్వరము

౨౮ సంవత్సరముల యువకుడు రైలు పట్టాలపై పండుకొనుట

మాలాలి ఘటుకేశ్వరంనుండి ౧౯-౭-౩౭ తేదిన సాయంకాలము ౭ గంటలకు భువనగిరికి లోకలు బండికి అడ్డముగా నొకయువకుడు పండుకొనెను. ఆతనిని మావారు పకడజేసి ఆయూరముగ బండిదిగెను. గాని అతని బండిఎక్కించుకొని కారణము విచారింప ఈవిధముగా చెప్పెను. ఇప్పటికి నాకు ను మారు ౨౮ సంవత్సరములు, రెండు సంవత్సరములనుండి నాకు [illegible] సంభవించెను. ఇప్పటికి నాకొదివరకు [illegible] స్వర్గస్థులయి ౭ సంవత్సరములైనది. నాటినుండి ముష్టియెత్తుకొని నాజీవితమును ముఖ్యపురాణముగా గడుపుచున్నాను. హైద్రాబాదునుంచి వరంగల్‌కు వెళ్ళుచుండగా [illegible] కాలమునిట్లు [illegible] [illegible] ముఖ్యపురాణ [illegible] నిరసించి చప్పుట [illegible] తలచి యీ పాపకార్యమునకు [illegible] [illegible] [illegible] గడుపవలయునని [illegible] బోలు [illegible] తప్పించగడా యని [illegible] చున్నాను. రైలుబండిలో కూడ [illegible] వారలు [illegible] రెండుఅణాలు]యిచ్చిగా మొత్తము ౩-౫-౦ [illegible] ఘటుకేశ్వరం స్టేషనుమాస్టరుగారు పోలీసు అధీనము చేసెను.

ఒక ప్రయాణీకుడు,

ఖమ్మముమెట్టు

ప్లేగు, కలరాసూచనలు

ఖమ్మము పొలాల కాలనిలో కలరా, ప్లేగుసూచనలు కొంతక తెక్కనని, వ్యాపించకుండుటకు అధికారులొకకొత్త [illegible] [illegible] నిరోధించుటకు ప్రయత్నించుచున్నారు. వరంగలు వైద్యాలయమునుండి కొందరు వైద్యులు ప్రచారముకొఱకు పంపబడినట్లు తెలియుచున్నవి.

(వి.ప

మార్కెటు

వ్యవసాయ మార్కెటు శాసన (౨-౧౩౩౯ ఫ) ప్రకారము వరంగలు జిల్లాయందలి ఖమ్మమును ప్రభుత్వమువారు ౧ అజూరు ౧౩౪౭ఫసిలినుండి పత్తి, ఇతరవ్యవసాయక పదార్థములకు మార్కెటుగా నిర్ణయించుచున్నారు. దీని వివరణను దువ్వంతాలూకా కచేరిమందు వ్యాప్తమైయుండునని ప్రకటన శాఖవారు తెలుపుచున్నారు.

సర్కారిబస్సులు

డ్రైవరు, కండక్టర్ల ప్రవర్తనము

(మా ప్రతినిధి)

ఈవార్తాపత్రిక చూచినచో బస్సులవిషయములో [illegible] బడుచున్నవి. ఈలోపములలో చాలా [illegible]. బస్సులుచాలవు, కార్యక్రమము మార్చవలెను, స్టేషనులేదు, గోపాపద్ధతి సక్రమముగాలేదు, కండక్టరు, డ్రైవరులనిరంకుశాధికారము, కూలీలదౌర్జన్యము—ఇత్యాదులుగలవు [illegible] నాటినుండి [illegible] కొంత సవరణలు పొందియుండునేమో కాని తటిమ్మా [illegible] ఎవనికి ఎట్టిచర్యయు తీసికొనవలయును తోస్తుంది. ఈకారణమున వారిచర్యలు మరింత ప్రబలమైపోవుచున్నవి. బస్సుప్రయాణీకులకు గలుగుచున్న ఇబ్బందులలో ఈరెండుముఖ్యమైనవి– వీటిసర్వలన్నియు విపులముగా వ్రాసిన యొక గ్రంథమగును, గాన కొన్నిటిని నివేదింతును–

ఎవ్వరైన నొక ప్రయాణీకుడు మధ్యదారిలో మోటారునాపిన, మోటారునాపి, అతనిని ఎక్కించుకొని "నీవేలఆపితివి, ఈస్థలము అపుటకు ఏర్పడినదికాదు అని నీవు తెలియదా; నీకాగీసు అని తలచితివా" అని అతనికి మంగళహారతులు ప్రసాదింతురు– అపుటకొట్లోల్లంఘనమే అయిన ఆపుటయెందుకు? నిర్ణయించిన్న కపటార్చనము లెందుకు? రెండవది జిల్లాలకువెళ్లు ప్రయాణీకులవద్దవున్న సామానులకు కండక్టరులకు పనికిరావు. వారికిమాపాయిలే కావలయును– చిల్లరనీకేయిప్పించలయునట! ప్రయాణీకునిచిల్లర ఏలకు పనికిరాదు– ఏదైన మధ్యగ్రామములో ఇద్దరు ప్రయాణీకుల కిటకిటపడి, మోటారులోఒక రికే స్థలమున్న, ఒకరినిగురించి వేరొకరిని ఎక్కించుకొనవలసివచ్చునని అభిమానముచే ఇరువురికిని స్థలములేదని చెప్పుచుందురు– ఇట్లుచేయుటచే ప్రభుత్వమునకునష్టము, ప్రయాణీకులకు ఇబ్బందులు– ఇవి అసంఖ్యాకములుగలవు–

ఇకకూలీలవిషయమై లోకములో అనిపన్నదికదా, అగ్గిపెట్టెనిగరేటువల్లీలకును ఒక్కొక్క దానికి౦-౦-౬ కంతున తీసికొనచూచుచుందురు– ఏదైననొక వస్తువుదేనిలోనైన చుట్టిచేతపట్టుకొనుట లేక బస్సులోపలపెట్టుటకు కూలీలఆజ్ఞ పొందవలయును– దింపునప్పుడు ౦-౦-౬లు ఎత్తునప్పుడు ౦-౦-౬లు చెల్లించవలెను– అటుచెల్లించకపోయినవారు నోటికివచ్చినట్లు ప్రేలుదురు. వీరికి డ్రైవర్లు, కండక్టర్లు, ఫీజులేని అడ్వోకేట్లు. బహుశా ఈఅడ్వోకేట్లకు అహాలీవల్లు లాభాగము లేకున్న వీరుజోక్యము కలిగించుకొనుటకు కారణము కానరాదు– ఈకూలీలు ప్రభుత్వపత్రముచేత నియమింపబడువారుగాక లగేజ్ చేయబడినవస్తువులకు వస్తువు ౧కి ౦-౦-౬ చొప్పునతీసికొనుటకు ప్రభుత్వానుమతిచే నియమింపబడినవారని తెలిసికొనవలయును– ఈవిషయములో పలువురు పలువిధములుగ ఎంతకాలమునుండి మొఱపెట్టుకొనుచున్నను, ప్రజాసౌకర్యార్థమై నియమింపబడిన "సౌకర్యము, ఫిర్యాదు"అను శాఖవారేమియు విచారణసాగింపనట్లు తోస్తుంది– ఈశాఖలస్థాపనచే కొందరి నిరుద్యోగులకు జీవనోపాధి ఏర్పడినదని సంతోషింపవలసినదేకాని వేరుప్రాముఖ్యములేనట్లు తోస్తుంది– పైవిషయములన్నియు స్వానుభవములే– ఒకపర్యాయము ఇవిఅన్నియు అనుభవమునందగా ఈబస్సులకు సంబంధించిన ఇనస్పెక్టరుగారితో విన్నవించుకొనగా, "ఈకొద్ది విషయములపై అంతగా మనము చెయికలిగించుకొనుట సమంజసముకాదని" అనిరి– ఇకపై [illegible] [illegible]? అధికారులు లాలించి యిబ్బందులతొలగింతురా?



నెఱసిన వెంట్రుకలు నల్లబడుటకు

నీవెంట్రుక లెంత నెఱసినను, నివెరేను హేరాయిలు వాడినచో, వాటిక సహజమైన నల్లని నిగనిగ కుదుళ్లనుండియు ఏర్పడును. మందు చల్లగా పనిచేయును. రంగులువేయుటలదు– నివెరేను నేటి నుండియే ప్రారంభించుము– రెండుపద్ధతులసెక్కు–వకాలమైనచో పెద్దసీసా రూ ౩ లు చిన్న సీసా రు ౧-౧౨-౦ లు మూడుసీసాలు [పూరిగాగుణమిచ్చుటకు] కొన్నచో టపాఖర్చు మేమేభరింతుము–

డిస్ట్రిబ్యూటర్లు:– యస్. పి. అంకుశ్,
[మెడికల్ డిపార్టుమెంటు, పి-బి-నెం
౧౦,౨౦౬, కలకత్తా, [౧౫]

వాణిజ్యము—వర్తకము

కాలమాన నివేదిక

౧౬-జూలైతో అంతమగువారమునందు యీ రాష్ట్రములో మహబూబునగరము, నల్లగొండ, ఔరంగాబాద, బీడు, గుల్బర్గా, ఉస్మానాబాద, రాయచూరుజిల్లాలందుతప్ప వర్షపాయువులు తీవ్రముగనే యుండెను

అసఫాబాదయందు ౧౧ ౬౩ అంగుళములు ౭.౭౩, బోధనయందు ౭ ౧౨, ముథోలునందు ౭ ౦౦ అంగుళములలో ౭ ౪౨ అంగుళముల వర్షముకురిసినది రాష్ట్రమంతయు మేఘావృతమైయుండెను. చలిగాడ్పులు వీచుచుండెను రాష్ట్రమునందు దామాషాగా ౩ ౫౪ అంగుళము ల వర్షముకురిసినది గుల్బర్గాయందు వేడిమిగర, రాయచూరునందు ౬౩ డిగ్రీలుండెను

పంట — పైరులు

చెరుకు చక్కగాగలదు పునాసవిత్తనములు (పత్తికవా) విత్తబడుచున్నవి, కాని వర్షము లేనందున రాయచూరునందలిరెండు తాలూకాలలో మాత్రమింకను విత్తబడలేదు, విస్తృతమునకు పైరులకు రాయచూరునందలి ౫ తాలూకాలు, మహబూబునగరము, నల్లగొండ, గుల్బర్గాయందలి కొన్ని ప్రాంతములందు వర్షావసరము ఎక్కువగానున్నది ఎక్కువవర్షములవలన మెదకునందు తిరిగివిత్తబడినది. కరీంనగరం, మహబూబునగరములకు మొదటిపైరు కలుపబడినది రాష్ట్రమునందంతట ఐబీపైరులు చక్కగాగలవు

నీరు—మేత

గుల్బర్గా, ఉస్మానాబాద, రాయచూరులో కొన్ని ప్రదేశములందుతప్ప నీరు పుష్కలముగా గలదు మెదకు, మహబూబునగరము, గుల్బర్గా, రాయచూరులలో కొన్ని ప్రాంతములందు గాక పచ్చిక, మేత విరివిగాగలదు. ఆంధ్రప్రాంతములందంతటను [మహబూబునగరము తప్ప] ఔరంగాబాద, పర్భిణియందు పశువ్యాధి ప్రబలియున్నది

ధాన్యము—ధరలు

ధాన్యముల ధర రూపాయికిటులుండెను —

ధాన్యము	గతవారము	ఈవారము	గతిన త్సర ము వారము
గోధుమలు	౬౺ సేర్లు	౬౺ సే	౭౺ సే
బియ్యము	౩	౩౹౦ సే	౩౺
జొన్నలు	౧౩౺౦ సే	౧౩౺ సే	౧౪

పైరు—పంటలు

పొగాకుపంట

౧౩౪౫-౪౬ ఫసలిలో నిజాంరాష్ట్రమునందలి పొగాకుపంట వివరములు.

(౧౯౩౩-౩౪తో అంతమగు ౫ సంవత్సరములలో దామాషాగా యీ రాష్ట్రమునందు మొత్తము భారతవర్షపు పొగాకుపంటయందు ప్రతిశత ౬.౨౭ గలదు)

ఈఅంచనాయందు పొగాకుపైరువేయబడిన భూవైశాల్యము, దానిఫలితము విశదీకరింపబడినది-

ఈసంవత్సరము ౬౪౯౯౪ యెకరముల భూమియందు పైరుచేయబడినది- గతవత్సరము ౪౧౫౬౨ యెకరములు-అనగా ౬౫౬౭ యెకరములు లేక ప్రతిశత ౯.౧౭ తక్కువగా గలవు-

ఫలితము ౧౬౯౫౪టన్నులు అంచనావేయబడినది-గతవత్సరము ౧౫,౯౭౪ టన్నులుండెను. అనగా ౯౬౭టన్నుల అధికము లేక ప్రతిశత ౬.౦౫ పొగుబాటుతగ్గినను అనావలన అధిక్యదిగుబడి పెచ్చుఫలితము చేకూరినది-

జిల్లావారీఫలితములిటులగలవు:—

౧౩౫౫-౪౬ ఫసిలీకి పొగాకుపైరు సూచన

జిల్లాలు	ఎకరములు	ఫలితము
అత్రాఫుబల్దా	౨,౭౫౯	౫,౨౩
వరంగలు	౩,౬౯౯	౧,౨౪౩
కరీంనగరం	౪,౩౯౩	౧౬,౦౬
ఆదిలాబాద	౩ ౦౧౯	౭౭౫
నిజామాబాద	౭౬౩	౨౦౫
మెదకు	౨౪౪౧	౬౫౬
బాగాత్	౫౭	౧౨
మహబూబునగరము	౨,౪౧ ౮	౫౬౭
నల్లగొండ	౬,౧౪౬	౧౬౬౬
తెలంగాణా మొత్తము	౨౫,౭౯౫	౮,౩౬౭
ఔరంగాబాద	౨౫౩౫	౫౭౪
బీడు	౨౧ ౨౦	౪౪౨
నాందేడు	౫ ౮౭౫	౧౯౦౫
పర్భిణీ	౪ ౨౨౫	౧౦౪౭
గుల్బర్గా	౩ ౯ ౫౬	౬౯౬
ఉస్మానాబాద	౪౫ ౪ ౪	౯౭౨
రాయచూరు	౫౯ ౪ ౧	౧౩౫౨
బీదరు	౯౯ ౯ ౩	౨౫౮ ౮
మరట్వాడా మొత్తం	౩౯ ౦ ౯౯	౯౫౭౬
మొత్తము	౬౪౯౯౪	౧౬౯౫౪

తమలపాకుల వ్యాపారము

తమలపాకుల వ్యాపారము చేయుటకై, హైద్రాబాద, సికింద్రాబాద, బొల్లారము ఆకులవర్తకులు. గానెలల క్రిందట త్రేయ పాన్‌కంపెనీలిమిటెడు పేర కంపెనీస్థాపించి ఆరంభములో వ్యాపారమునందు లాభము గడించిరి. కర్నూలు, కడప మున్నగు ప్రాంతములలో వ్యాపారముచేయుచు ఆకులనుపంపుటకొక మోటారులారీ కొనబడెను-కాని గ్రహచారముమారినది- డైరెక్టరులు ధర్మనిబద్ధముగా ప్రవర్తింపపోగిరి-స్వార్థపరులై కంపెనీనష్టము గమనించక యేర్పాటుకు విరుద్ధముగా వైయ్యక్తికముగా ఆకుల క్రయవిక్రయముల జరుపనారంభించిరి-ఇతరభాగస్థులు స్వలాభములకై వ్యవహరింప దొడగిరి-బోర్డువారి యనుమతిలేని ఖర్చులన్నియు కంపెనీపై మోపబడినవి-అనవసరములగు పోటీలకులోనై కంపెనీ యధికారులు బజారుధరకన్న వాళ్ళు,ఐదురెట్లుహెచ్చించి ఆకులనుకొనసాగిరి-వీనివలనకంపెనీనష్టమునకు లోనసుటంజేసి విరమించుకొను ప్రయత్నములలో కొందరు భాగస్థులున్నారని తెలియుచున్నది ఇది ఎటుకలబాధను ఇల్లుతగుల బెట్టుకొన్నట్లగులదు-ఇప్పటికి సరియైనమార్గములపైకంపెనీనడపించిన వ్యాపారము లాభదాయకముగా పరిణమించునను నాదగల్గు గలిగిననష్టము కొలదికాలములో పూరింపవచ్చును తగినయధికారుల నియామకము భాగస్థుల యుక్తము. వ్యవహారపరిశీలనమునకు ప్రయత్నించినచో కంపెనీ కెన్నియో లాభావకాశములుగలవు-

మరియొకమాట-ఇంతవఱకు కంపెనీ చాలకాలమునుండి పనిచేయుచున్న వారి స్థానమున క్రొత్తవారినియమింపబడి, కంపెనీకి రావలసిన బాకీలవసూలుచేయబడిన కంపెనిపై నలుముకొనుచున్న నిరాశాంధకారము పటాపంచలుకాగలదు. రాబోవుశుక్రవారమునాడు జరుగు కంపెనీ వాటాదారుల ప్రత్యేకసమావేశమునందు యీసూచనలపై తగు శ్రద్ధ వహించగలరని యాశించుచున్నాను.

ఒక వాటాదారుడు-



గోలకొండ పత్రిక

ఈశ్వరనామ సం॥ర ఆషాఢ బ॥ ౩

సోమవారము

జిల్లాలలో సుశిక్షిత మంత్రసానుల ఏర్పాటు

మా. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారి ఆరోగ్య వైద్యశాఖ వారు ప్రతిజిల్లా వైద్యాలయమందు సుశిక్షిత మంత్రసానుల ఏర్పాటువిషయ మాలోచించుచున్నటును, మంత్రసానిపనిలో శిక్షణపొందగోరువారలకు ద్రవ్యసహాయ మొసర్చి శిక్షణనొసంగు ఏర్పాటుచేయవలసిన ౧౭ జిల్లాల సివిల్‌సర్జనులకు తెలియచేయబడినటులను, దీనికగు ఖర్చులో కొంత స్థానిక సంస్థలు భరించవలెనని తాలూకాదారులతో ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడుచున్నటులను వార్తలవలన తెలియుచున్నది. దీనియందు సత్యమున్నచో, వైద్యశాఖవారు తలపెట్టిన యత్నము త్వరలోనే ఫలించుట కాశించుచున్నాము.

బ్రిటిషుఇండియాయందలి తాలూకా ప్రభుత్వవైద్యశాలలందు ఉత్తమ శిక్షణ పొందిన మంత్రసానులు, సూరగ్రామ జనుల ఉపయోగార్థమై, ఏర్పాటుచేయబడియుండ, మనరాష్ట్రమందలి జిల్లా ప్రధానస్థలములందైననుఆఏర్పాటుజరుగకుండుట శోచనీయము. ఈవిషయమై మేమనేకమారులు గ్రామములలో కాన్పులకు ఏ మొరటు మంగలివారలో, ఏ మొరటుకత్తెనో మంత్రసానిపనికి ఉపయోగించుచుండుటయు, ఇట్టి అనాగరిక మోటుతనమువలన కలుగుచున్న యపాయనష్టమును విశదీకరించితిమి.

మనరాష్ట్రములో కాన్పులవిషయమై జ్ఞానము, బుద్ధిబలము, చాకచక్యముగల మంత్రసానుల ఏర్పాటులుచాల తక్కువ. జనాభానుబట్టి లేనేలేదనవచ్చును. వైద్యశాఖనివేదికలందిలకించినచో హైదరాబాదు నగరమందలి జనరల్ ఆస్పత్రి, విక్టోరియా జనానాఆస్పత్రి, గుల్బర్గాలోని జనానా ఆస్పత్రులలో మాత్రమే కాన్పులకు వలయుసౌకర్యములుగలవు. ఇంతేగాక హైదరాబాదు నగరమందలి శిశురక్షణకేంద్రములలో వైద్యశాఖవారి పోషణమునందుగలవి రెండు. ఈరెండు కేంద్రములనుండి ౨౦౩ కాన్పులకు సుశిక్షితదాయీలు పంపబడియుండిరి. మిగతవారిగతియేమి యయ్యెనో! ఇక మంత్రసానుల శిక్షణకు గల ఏర్పాటులు గమనింతము.

౧౩౪౦ ఫ. లో ౮గురు, ౧౩౪౧ఫ లో, ౧౩౪౨లో ౫గురు. (౧౩౪౩ ఫ. లో ఫలితము నివేదికా ప్రచురణములో పల తెలియదు.) మంత్రసాని శిక్షణయందుత్తీర్ణులైరి. ౧౩౪౧ ఫ. ౧౩౪౨ఫ., ౧౩౪౩, మూడేండ్లలో జననముల సంఖ్య గమనించినచో సంవత్సరమునకు ౧౫౦ వేలకు మించుచున్నవి. ౮౨౬౯౮ చదరపుమైళ్ళ వైశాల్యముగల మన రాష్ట్రపు నాల్గు మూలల కలుగుచున్న జననములకు ప్రస్తుతపు సుశిక్షిత మంత్రసానుల ఏర్పాటు కొంతమాత్రము చాలదని పైవివరములే చాటుచున్నవి. ఈఏర్పాటులు చాల తక్కువగుటచే ప్రభుత్వపు వైద్యశాలలలో కష్టపు కాన్పులవలన సంభవించుచున్న చావులు ప్రతి వేయింటికి ౧౩౪౦ ఫ. లో ౫౯, ౧౩౪౧ఫ.లో ౬౩౦. ౧౩౪౨ ఫ.లో ౫౪ ఉన్నటుల వైద్యశాఖ నివేదికయే వివరించుచున్నది. ఇంతేగాక వైద్యశాఖ నివేదికయందలి కాన్పులవివరములందు పని క్రమక్రమముగా హెచ్చుచున్నదని తెలుపబడినది. పై విషయము గమనించిన కాన్పుల విషయమై శ్రద్ధవహించుట కెక్కువ ఏర్పాటులు కావలసి యున్నదనుట స్పష్టము.

౧౨౩౬౯౮ చదరపు మైళ్ళ కలిగి, ౨౧౮౬౫౬౧ జనసంఖ్య గల బొంబాయి రాష్ట్రములో వైద్యశాఖయందు ౧౯౩౧నుండి ౧౯౩౪వరకుగల మూడు సంవత్సరములలో ఒక్క షోలాపూరు జిల్లాలోనే ప్రతిఆస్పత్రితో నొక శిక్షణపొందిన మంత్రసానిని నియమించిరి. ఇట్టి ౧౩ ఆస్పత్రుల ఏర్పాటు ప్రథమమున షోలాపూరమునందు జరుగబడెను రానురాను యితర జిల్లాలలో యీపద్ధతియే యనుసరింపబడినది. స్థానిక దాయీలకు శిక్షణ గరపుటకు పదికాన్పుసంస్థ లేర్పాటుచేయబడెను. ఇవిగాక పోయిన డిసెంబరునెల నుండి ఆరాష్ట్రమందలి స్థానిక సంస్థల (జిల్లాబోర్డులు, తాలూకా బోర్డులచే) నిర్వహింపబడుచున్న ఆస్పత్రులన్నిటి యందును అర్హమైనట్టి యొకసుశిక్షిత మంత్రసానిని ఏర్పాటుచేయు నిర్ణయము అమలుపరుప బడినది. పంజాబు రాష్ట్రములో నిపుణు మంత్రివర్గమువారిటులనే గ్రామముల ఆరోగ్య సంరక్షణకై క్రొత్తఏర్పాటులు చేయదలచి శిక్షణ పొందిన మంత్రసానులను సమృద్ధిగా లభింపచేయుటకు తీర్మానించుకొనినారు.

ఇట్లు ఇతర రాష్ట్రములు గ్రామముల ఆరోగ్యరక్షణ సమస్యపై తమదృష్టిని అంతకంతకు ఎక్కువగ ప్రసరింపజేయు ఈకాలములో మనరాష్ట్రముకూడ గ్రామ ప్రజల ఆరోగ్యమును సంరక్షించుటకు ముఖ్యమైన ఒక అంశమగు మంత్రసానుల శిక్షణ విషయములో పూర్వముకంటె ఎక్కువ శ్రద్ధవహించుట, మన రాష్ట్రముయొక్క ప్రస్తుత పరిస్థితులను చూచినతర్వాత, ఎంత ముఖ్యమో తేటపడగలదు.

ఇండియన్ రోడు కాంగ్రెసు

అఖిలభారత రహదారులమహాసభ డిసెంబరు మాసమునందు నగరములో సమావేశమగును మహాసభవివరములు శీఘ్రముగ [illegible] గారివలన తెలిసికొనవచ్చును.

కృష్ణపై వంతెన

ఫరహాతుల్లా, అసిస్టెంటు ఇంజనీయరుగారు రాయచూరుసమీపమందలి దేవసుగర్ వద్ద కృష్ణానదిపై వంతెన నిర్మింపజేయుటకు వెళ్లిరి. దీనివలన బొంబాయి, హైద్రాబాదు, దక్షిణ ప్రాంతములకు గొప్పసౌకర్యమేర్పడగలదు. ప్రభుత్వమువారు యీనిర్మాణమునకు ౧౧ లక్ష లంగీకరించినటుల తెలియుచున్నది.

పారితోషిక ప్రదానము

సికింద్రాబాదునందు జరిగిన గుఱ్ఱపుపందెములపోటీయందు జయమొందినవారికి నిలోఫరు రాకుమారిగారు ౧౫ [illegible] బహుమానములొసగిరి.

వర్తకులసభ

ఇదివరకు హైద్రాబాద, సికింద్రాబాద వర్తకులు సభాకంచెని విషయములో రాజకీయశాఖామంత్రుల కొకవిన్నపము బంపియుండిరి. కాని తగుప్రత్యుత్తరము రానందున పైవిషయము నాలోచించుటకై వర్తకులసభ [illegible] సమావేశము జరుపనున్నటుల తెలియుచున్నది.

ఓరియంటల్ బ్యాంకు

గురువారము సాయంకాలము నాలుగుగంటలకు నవాబు ఫఖర్ యారజంగు బహద్దరుగారు పై బ్యాంకు ప్రారంభోత్సవము జరిపిరి. బ్యాంకు సంబంధీకులుత్సవమును జయప్రదముగా నొనర్చుటకు ప్రయత్నించిరి. ప్రభుత్వోద్యోగులేగాక గొప్పవర్తకులు అనేకులు ఆహ్వానింపబడియుండిరి. బ్యాంకు మేనేజింగు డైరక్టరు నవాబుసాహెబుగారిని స్వాగతపరచుచు బ్యాంకుయొక్క స్థాపనోద్దేశములను వివరించుచు ఈ రాష్ట్రమందలి వర్తకవ్యాపార పారిశ్రామికాభివృద్ధికి వీలగునంత [illegible] ధనమొసంగుచు సాయమొనర్చవలయునను [illegible] కేవలమార్థిక సౌకర్యములేక యాపివేయబడుచున్న పరిశ్రమలు చేయూతకలుగగలదు [illegible].

నవాబుసాహెబుగారు తమకృతజ్ఞతదెల్పుచు "బ్యాంకింగునందు హైద్రాబాదు వెనుకబడిలేదు. వర్తమాన పరిస్థితులందు నూతనపద్ధతులపై బ్యాంకింగువ్యవహారములు జరుగవలయును. పరమేశ్వరానుగ్రహముతో యీనూతనపద్ధతులందు యభివృద్ధి కలుగుచున్నద"ని వచించుచు బ్యాంకు ప్రారంభోత్సవము సలిపిరి. బ్యాంకువారలు నవాబుసాహెబుగారిని పుష్పహారాలంకృతులజేసి ఆహుతులందరికి అల్పాహారమొసగిరి.

కృష్ణరాయని భాషాసేవ: నాటికకవిత

శ్రీ కృష్ణదేవరాయ యాంధ్రభాషానిలయము [illegible] సాయంకాలము [illegible] శ్రీ జాషువా కవిగారు [illegible] సోమవారము ౨ ఆగష్టు రోజున నిలయమునందు జరుపబడు కవిసమ్మేళనమందు కవికోకిలగారి స్వీయకావ్యగానము జరుగునని నిలయ కార్యదర్శిగారు దెలుపుచున్నారు.

గ్రంథనిషేధము

శ్రీ లక్ష్మీ [illegible] జగన్నాథపురమునుండి ఒక గ్రంథముగా ప్రకటింపబడిన "కౌన్సిల్ మార్క్సు బోధ" యను గ్రంథము సామ్యవాదవిషయికమైనందున యీరాష్ట్రమునందునిషిద్ధముగా ప్రకటింపబడినది. ఉన్నప్రతులను నగరరక్షకశాఖవారు ఒప్పచేయుట కాజ్ఞ కోరబడినది.

అంటువ్యాధులు

౨౦ జూలైతో అంతమగు వారమునందు నగరమందు, పరిసరప్రాంతములందు ప్లేగుజాడ్యము బొత్తిగాలేకుండియుండెను.

మూషికమారణము జరుగుచున్నది మూషిక బిలములందు గంధకవాయువుల ప్రసరింపబడినది.

మశూచిజాడ్యముగలిగిన కలరారోగి యొకడు అంటువ్యాధి వైద్యాలయమునందు చేర్పబడెను.

ఒకరోజు విషమజ్వరరోగులెవరు వైద్యాలయమునందు చేర్పబడలేదని ప్రకటనశాఖవారు తెలుపుచున్నారు.

అంబులెన్సు ట్రేనింగు

[illegible] చాదర్‌ఘాటు వైద్యాలయమునందు ౨౧ జూలైనుండి పై ట్రేనింగుతరగతులు ఆరంభమైనవి. వీనియందు [illegible] బోధింపబడును. ౨౨ జూలైనుండి సాయంకాలము ౫-౬ గంటల మధ్యన ఆరోగ్యపు ప్రాథమిక పాఠములు బోధింపబడుచున్నవి. వివరములను అంబులెన్సు హైద్రాబాదు జిల్లాశాఖాకార్యదర్శి [పై వైద్యాలయమునందే] గారికి వ్రాసి తెలుసుకొనగలరని ప్రకటనశాఖవారు విశదపరుచుచున్నారు.

[illegible] విద్యార్థి వేతనములు

[illegible] సంఘము వారిచేత, హైద్రాబాదునగర కాలేజీవిద్యార్థులకు, విద్యార్థి వేతనము లిచ్చినటుల కార్యదర్శి దెలుపుచున్నారు.

శ్రీ) హరిదాసు గారికి రు ౫-౦-౦ మాసమునకు
,, అలితాదేవి గారికి రు ౧౦-౦-౦ ,,
,, బాలయ్య గారికి రు ౧౦-౦-౦ ,,
,, రాజరత్నంగారికి రు౧౦-౦-౦ ,,

గుజరాతులో అతివృష్టిచే అపారనష్టము

గుజరాతు రాష్ట్రములో బ్రహ్మాండమైనవర్షము కురిసినది. ౨౪ గంటలలోపల ౩౫ అంగుళముల వర్షము కురిసినట్లు డంగర్పూరునుంచి వార్తవచ్చినది.

డంగర్పూరుపట్టణము, దానిచుట్టుప్రక్కల నుండు ప్రాంతము నీటిప్రవాహములలో ౧౨ అడుగుల లోతున మునిగిపోయినవి. అనేకములైన యిండ్లు కూలినవి. ప్రాణనష్టమేమియు కానరాదు. కాని పశువులకు ద్రవ్యనష్టమైనటుల మాత్రము తెలియవచ్చుచున్నది.

విశ్వభారతికి చైనాగ్రంథములు

చైనాదేశములో నాంకింగు నగరమున కార్యాలయముగల "చైనో-ఇండియన్ కల్చరల్ సొసైటీ" వారు రవీంద్రనాథ టాగూరుగారి విశ్వభారతికి [illegible] పుస్తకములతో నిండిన ౧౧ అల్మారీలు పంపినది. అందు ౧౧అల్మారీలలో త్రిపిటక గ్రంథముయొక్క ప్రపంచోత్తమమైన ప్రతియున్నది. ఇది మొదట ౧౮౩౫ సంవత్సరములో చైనాచక్రవర్తియొక్క పోషణక్రింద ప్రకటింపబడినది. పై చైనాదేశసంస్థవారు ఈసంవత్సరము వివిధ విషయములనుగూర్చి ఒక [illegible] గ్రంథములను పంపియున్నారు.

మోమినాబాద మిలిటరీస్టేషను

ప్రభుత్వమువారి ప్రకటన

గజాశ్లె గఁకెశవాటి వివ్యత్రికలో "మోమినాబాద మిలిటరీస్టేషను" శీర్షిక క్రింద నిజాం ప్రభుత్వమువారు కొన్ని సరిహద్దు స్థలములలో మిలిటరీదళముల నెలకొల్పుచున్నారను వార్త యందేమాత్రము సత్యము లేదని తెలుపుచున్నాను. మోమినాబాదయందొక సకేమునే స్టేషను స్థాపించుటకు ప్రయత్నములు జరిగినవి. కాని అచ్చటి నీటిక్రరవువలన స్థలనిర్ణయమింకను కావలసియున్నది. భవననిర్మాణవిషయములోయుండరకే నెలకొలరూప్యముల అంచనా చేయబడినది. ఆషెశముతో క్వార్టరుబ్యారక్సులు గాక జిల్లాలయందు క్వార్టరులకట్టుటకు వినియోగింపబడును. క్రొత్తసైన్యము నిర్మించు యాలోచనలేదు. యుకేవుఉన్నదానినుండియే యొక భాగము జిల్లాలకుమార్చబడును. క్రమశిక్షణము, ఉత్తమ ప్రభావము క్రొత్తగా చేర్చిన సైనికులలో విశాల ప్రదేశములందు జనులతోనుకొన్న విభిన్నవర్గముల సంబంధమువలన అధికారులకు. సైనికుల ఆరోగ్యకరముగా నుండునటుల నిశ్చయమని ప్రభుత్వప్రకటనశాఖవారు తెలుపుచున్నారు.

తుంగభద్రాప్రాజెక్టు కాన్ఫరెన్సు

మద్రాసు, హైద్రాబాద ఇంజనీయర్ల నిర్ణితము

నీటిపంపకము

గురువారంనాడు జరిగిన తుంగభద్రాప్రాజెక్టుసభయందు మదరాసుప్రభుత్వమువారు జోశీరావుబహద్దరు అప్పారావుగార్లు, మన ప్రభుత్వమునకు అలీనవాజజంగు బహద్దురు, అలాసఖా యార్జంగ్ బహద్దురు, గోపాలరావుగారు ప్రాతినిధ్యము వహించియుండిరి.

అలీనవాజజంగ్ గారు నీటిపంపకముగురించి జలయొపంఖ్యలతెలుపుచు, మల్లాపురము, సస్యముల కొలతలకు జలకోశములగురించి వివరముగా విశదపరచిరి. సభ జయప్రదముగా జరిగినటుల తెలియుచున్నది.

తుంగభద్రయందలి మొత్తం 33 లక్షల ౬౬ వేల క్యూబిక్‌ఫీటునీటిలో 3 లక్షల క్యూబిక్‌ఫీటునీరు చిన్నకాలవ పనికై ప్రత్యేకింపబడినది. బొంబాయికి ౫ లక్షల క్యూబిక్‌ఫీటునీరు, మైసూరు, మద్రాసు, హైద్రాబాద రాజ్యములకు ౨ లక్షల ౪౩ వేల క్యూబిక్‌ఫీటునీరు పారింపబడును. ౫ లక్షల క్యూబిక్‌ఫీటునీరు అడుగులో నుంచబడును.

ఈవిషయమై ప్రతినిధులు తమతమప్రభుత్వముల కెరింగించెదరు.

వీరశైవగురుకులపరీక్షాఫలితము

సికింద్రాబాదులో పండిత చిదిరెమఠము వీరభద్రశర్మగారిచే నిర్వహింపబడుచున్న వీరశైవగురుకులమునయుప్రథమవత్సరములో గురుసిద్ధశర్మయను విద్యార్థి "కావ్యతీర్థ" పరీక్షయందుత్తీర్ణుడైనటుల గురుకులవ్యవస్థాపకులు తెలుపుచున్నారు.

రాజ్యాభిషేకపతకములు

చక్రవర్తిగారి రాజ్యాభిషేకసంబంధములో ... రహమతుయార్జంగుబహద్దురు, మౌ. అర్ధునహసేర్, మొహయొద్దీన్ గారలకు పతకములుప్రసాదింపబడినవి.

వృద్ధబ్రాహ్మణస్త్రీ చమార్లకు బావికట్టించుట

నూలువడికి సంపాదించినకూలిని వినియోగించుట

అఖిలభారత ఖాదీసంఘముయొక్క కార్యదర్శియగు శంకర్లాలుబ్యాంకరుగారు కొన్ని మాసములక్రింద భారతదేశమంతటను సంచారముచేయుచు, గీవాళు ఖద్దరుకేంద్రమునకు పోయినప్పుడు జరిగిన ఒక ఆశ్చర్యకరమగు సంగతి ఒకటిప్పుడు తెలియుచున్నది.

ఒకవృద్ధబ్రాహ్మణస్త్రీ అతనివద్దకువచ్చి "నేను నూలువడికి ౫౦ రూపాయలు మిగిలించుకొనినాను. నాకుచావు సమీపించుచున్నది. ఆరూపాయలను తీసికొని నాకు పొగవతను వినియించు ఏర్పాటుచేయవలెనిది" అని అడిగెను. అందుకు శంకర్‌లాల్ బ్యాంకర్ గారు "దానికేమియు డబ్బీయనవసరములేదు. మేము నీకు అరిదదిని విసిపంచుటకు యూపని చేయువారలతో శాకరిని ఏర్పాటుచేసెదము. అడిబ్బును మరేవనికైనను వినియోగ్యచేయరాదు?" అని సమాధానమిచ్చిరి.

అంతటా వృద్ధబ్రాహ్మణి కొంతతడవాలోచించి ఇట్లనెను. "మావూరు గ్రామములోని చమార్లకుభావిలేదు నీకష్యములో అభావిని ప్రత్యంచవలెనిది." "అందుకు రూ ౫౦లు చాలవు మెను కొంతి అన్నమిల్లుకొనవమ్మునా?" అని శంకర్‌లాల్ అడిగెను. వృద్ధబ్రాహ్మణి "ఎంతమాత్రమువలదు. అందరికిరాను మరెవరుగాని దాపుణ్యాలు సంపాదించుటకు వేసంగిలరించును" అనెను. ఆమాటచేశ్వర్ "అటులైన మేము కొలవవలెను మొత్తము అప్పగార్యుచచ్చునా? వీవు మాఅవదికిపంపి అమొత్తమును తీర్చవచ్చును" అనగా వృద్ధబ్రాహ్మణి "అక్కలవసరము నామొత్తమును ఈనెలలలోపల పంపారగలను"

భావితవ్వించుట ప్రారంభమైనది. ఇదిబావి పూర్తియగులోపల ఆమెకొంతవసిన ద్రవ్యమును నూలువడికిబడుము తినకుగల్లైన్యాముచే సంపాదించగలదు.

ఈసంగతిగూర్చి శంకర్‌లాల్ బ్యాంకరుగారు ఇట్లనుచున్నారు గాంధిమహాత్ముడు ప్రవేశపెట్టిన నూలుమాకున్నమావారుకు వృద్ధబ్రాహ్మణస్త్రీ, అందును సనాతనశాఖకుచెందినది, తానుమిగిలించుకొనిన ద్రవ్యమును అంటరానివారలనబడువారల భావికై వ్యయము చేయుట విచిత్రము.

సంస్థానములకు ఫెడరేషను లో చేర్పించుటకు లంచములు!

పూర్వమొకప్పుడు మన హైద్రాబాదులో రెసిడెంటుగ నుండిపోయిన సర్ విలియంబార్టన్‌గారు "గ్రేట్‌బ్రిటన్ అండ్ ది ఈస్ట్" లో ఇట్లువ్రాసినారు. "బ్రిటను రాజకీయవేత్తలు, భారతరాజకీయవేత్తలు గూడ బ్రిటిష్ ప్రభుత్వము సంస్థానములను నేవిధమునైన ను ఫెడరేషనులో చేర్చుటకు లంచమిచ్చినట్లు ఆక్షేపించుచున్నారు. నిజముగా భారతరాజకీయవేత్తలు ఫెడరేషనును భారతరాజకీయమునందు సంస్థానములకు పెద్దఆశకట్టవలెనను ముఖ్యమైన సిద్ధాంతమును ఆలోచించిచేసిన పెద్దఎత్తుని భావించుచున్నారు."

కావలెను

భారతయిన్సూరెన్సు కంపెనీలిమిటెడ్ హైదరాబాదు బ్రాంచికిగాను యీక్రింది ఉద్యోగస్థులు కావలెను.

1. నెలకు బి.జి.రుప్య 100/-జీతముమీద ఒకడివిజన్ యిన్‌స్పెక్టరు, నెల 1కి బి.జి. 50/-మీద 4 జిల్లా యిన్‌స్పెక్టర్లు వరంగల్ డివిజన్‌కు, వరంగల్, కరీంనగరం, ఆదిలాబాదు, నిజామాబాదు జిల్లాలకు కావలయును.
2. నెల 1కి బి జి రుప్య 100/-జీతముమీద ఒకడివిజన్ యిన్‌స్పెక్టరు బి. జి. రుప్య 50/-మీద 4 జిల్లా యిన్‌స్పెక్టర్లు, ఔరంగాబాదు డివిజన్‌కు ఔరంగాబాదు, బీడ్, పర్భని, నాందేడుజిల్లాలకు కావలయును.
3. నెల 1కి బి.జి రుప్య 100/-మీద ఒక డివిజన్ యిన్‌స్పెక్టరు, బి. జి రుప్య 50/-మీద 4 జిల్లాయిన్‌స్పెక్టర్లు, గుల్బర్గా డివిజన్‌కు, గుల్బర్గా, రాయచూర్, ఉస్మానాబాదు, బీదర్ జిల్లాలకు కావలయును.
4. నెల 1కి బి జి రుప్య 100/-మీద ఒక డివిజన్ యిన్‌స్పెక్టరు, బి. జి రుప్య 50/-మీద 4 జిల్లా యిన్‌స్పెక్టర్లు, మెదక్ డివిజన్‌కు, మెదకు, మహబూబ్‌నగరం, నల్లగొండ, బాగాతు (లేక) అత్రాఫ్‌బల్దా జిల్లాలకు కావలయును.

దరఖాస్తులు యీక్రిందవారికి 5 ఆగస్టులో 1937లోగా చేరవలెను.

బ్రాంచి సెక్రటరీ
భారత్ యిన్సూరెన్సు కో. లిమిటెడ్,
61. జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాదు

కాంగ్రెసు మంత్రులు జైళ్లను ఖాళీచేయించుట

శాసనసభలలో కాంగ్రెసుపక్ష్యుల సంఖ్య హెచ్చుగనుండు బ్రిటిషుఇండియా రాష్ట్రములన్నిటిలోను కాంగ్రెసుమంత్రివర్గము లేర్పడినవి. వెంటనే జైళ్లలో రాజకీయఖైదీలు లేకుండ ఖాళీచేయించుపని ప్రారంభమైనది. సంయుక్త రాష్ట్రములో కాంగ్రెసుక్రింద ప్రభుత్వమువారు ౧౯౦౮ వ సంవత్సరపు "క్రిమినల్ లా అమెండ్‌మెంట్ అక్టు"యొక్క దఫా ౧౬ ననుసరించి ఈక్రిందసంఘములపై ప్రయోగించబడిననిషేధమును తొలగించుచు మంజూరైనారు ఆజ్ఞనొసగినారు:—

హిందూస్థాన్ సేవాదళము, నవజీవనభారతసభలు, రాష్ట్రమందలి అన్నిజిల్లాలలోని యువకమండలిలు, కాన్పూరు జిల్లాలోని కిసాన్ సభ, రైతుసంఘముల ప్రచారకులు, అలహాబాదుజిల్లాలోని మహావీరదళము, కిసాన్ సంఘము

ఇంతేగాక సంయుక్తరాష్ట్రప్రభుత్వమువారు జైళ్లలోనుండు రాజకీయఖైదీలను విడిపించుటకు ఉత్తరువులు అంతకుపూర్వమే క్రిందిఅధికారులకంపిరి.

మదరాసురాష్ట్రప్రభుత్వమువారు ఇటీవలనే క్రిమినల్ ప్రొసీజర్ కోడు దఫా ౧౭౭ ప్రకారము ఖైదుచేయబడిన బొంబాయిసోషలిస్టు నాయకుడగు మెహరలీగారిని విడిపించుటకు ఆజ్ఞనొసంగిరి. ఈరాష్ట్రములో జైళ్ల స్వాయత్తానముల సంబంధియగుమంత్రి రామునిమెనన్ గారు తమస్వస్థానమగు కేరళమునకుపోయి అచటబంధితుడైయుండిన మెహరలీగారిని విడిపించిరి. ప్రధానమంత్రి రాజగోపాలాచారి తనను మెహరలీగారు కలిసికొనవలసినదిగపంపిన తంతిప్రకారము మెహరలీగారు రాముని మెనన్ గారితోకలిసి మదరాసునకు పోయిరి. మెహరలీగారు జూలై ౨౧వ తేది కన్ననూరుజైలునుండి వదలిపెట్టబడి ౨౨వ తేది మదరాసు చేరిరి. అక్కడవారిరోజా సెక్రెటేరియట్ లోమంత్రులతోను, ప్రధానమంత్రితోను మాట్లాడిరి—ఏమిమాట్లాడిరో తెలియదు. ప్రధానమంత్రి స్వయముగా రైలుస్టేషనుకువచ్చి స్వాగతమిచ్చియుండెను.

ఇపుడు తక్కినరాజకీయఖైదీలను వదలిపెట్టువిషయమై ఆలోచించుచు ఏరాజకీయ ఖైదీలు ఎప్పుడొచ్చుటనున్నారో ఫైళ్లను తెప్పించి విచారించుచున్నారు

బొంబాయిప్రభుత్వమువారు మహారాష్ట్రదేశమందు "సేనాపతి"యని పిలువబడు పి. యం. బాపటుగారిని హిండ్లగాజెయిలునుండి వదలిపెట్టుటకు ఆజ్ఞనొసగినారు. బాపట్ గారు ౭ ఏండ్లకఠినశిక్షననుభవించుచున్నారు. మరియు బొంబాయిప్రభుత్వమువారు "నవకాల్," "లోకమాన్య"అను జాతీయపత్రికలనుండి తీసికొనియున్న జరామతులను వాపసుచేయుటకు ఆజ్ఞనొసగినారు. ఇంకను ఇతర రాజకీయఖైదీలను వదలిపెట్టువిషయమై ఆలోచించుచున్నారు.

మధ్యరాష్ట్రములో ప్రభుత్వమువారు భూమిపన్నుకనూలుకై జప్తుచేయుట వేలము పాడుటమున్నగు కఠినచర్యలను ౧౯౩౭ డిసెంబరువరకు అవలంబించకూడదని ఆజ్ఞనొసగినారు.

ఇట్లు కాంగ్రెసుమంత్రులుండు రాష్ట్రములలో రాజకీయఖైదీలు విడిపించబడుచుండ, తమ రాష్ట్రములో రాజకీయఖైదీలను వదలకుండినచో ప్రతిష్టదక్కదని యోచించి పంజాబురాష్ట్ర ప్రధానమంత్రి సర్ సికందర్ హయాత్ ఖాన్ గారు సరిహద్దుగాంధియని చెప్పబడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారిపై నిషేధము తొలగించి వారు పంజాబురాష్ట్రములో ప్రవేశించవచ్చునని నారు. కొలదిరోజులక్రిందటనే సికిందర్ హయాత్ గారు పంజాబుశాసనసభలో సరిహద్దుగాంధిపై నిషేధమును తొలగించుటకై కోరబడినపుడు, "అట్లుతొలగించిన ప్రజాశాంతికి భంగముకలుగును"అని చెప్పియుండెను.

—

కాంగ్రెసు మంత్రులకు గాంధిమహాత్ముని ఉపదేశములు

కుల, మతభేదముల మఱపించవలెను

ఆబ్కారిశాఖ పోవలెను—విద్యాశాఖ స్వతంత్రేజవి కావలెను

అధికారులు నిరాడంబరులుగ నుండవలెను

గాంధిమహాత్ముడు ౧౭ జూలైనాటి "హరిజన్" పత్రికలో "కాంగ్రెసు మంత్రివర్గములు" అనుశీర్షికతో నొకదీర్ఘవ్యాసమును ప్రకటించియున్నాడు- అందు కాంగ్రెసు మంత్రులకర్తవ్యములు స్థూలిపు లాకన్యాయముగ (అనగా సూచనామాత్రముగ) నిర్దేశింపబడినవి- ఈసలహాలను కాంగ్రెసు మంత్రివర్గము వారే గాక న్యాయపరిపాలనము చేయుగలచు ప్రతి మంత్రివర్గము వారును అవలంబించ వచ్చును- ఇందు, ఇంతవరకు ఎచటను అవలంబించి యుండని క్రొత్తసూచన లున్నవి- రాజ్యదృష్టితో వాటిని ఈ క్రింద ప్రకటించుచున్నాము-

రాజ్యాంగశాసనమునకు లోబడి స్వాతంత్ర్యము సాధించువిధము

"భారత రాజ్యాంగశాసనము భారతదేశ స్వాతంత్ర్యసాధనకు ఎంతమాత్రము ఉపయుక్తమైనదికాదని అందరు భావించుచున్నారు. అయినను, అశాసనమును, ఎంత కొద్దిదైనను పట్టు దల లేని దైనప్పటికి, కర్తృమాప రాజ్యమేలుపద్ధతిని తొలగించి,జనులలో పదు గురిష్టప్రకారము రాజ్యమేలుపద్ధతి నేర్పరచుటకు చేయబడినప్రయత్నముగా భావించవచ్చును. మూడుకోట్లమంది స్త్రీపురుషులకు తమపక్షము న రాజ్యపరిపాలనము జరిపించు ప్రతినిధులను నియోగించు అధికారము నిచ్చుటయు,వారలకు అనేకములైన అధికారముల నొసగుటయు మ రియొకదానిని సూచించవు-ఇందు నిగూఢమై, మనసుబలాత్కారమున అంటగట్టబడిన దానిని మనము ముందుముందుకు ఇష్టపడగలమను అశ యున్నది,అనగా తుదకు మనలను పీడించివదం తయు మనమేలుకొఱకేయని మనము భావించ గలమనుఆశ నిగూఢమైయున్నది- ఆమూడు కోట్ల ఓటర్లప్రతినిధులు తమవిశ్వాసములో నిల కడగనుండి, తమ కీయబడిన అధికారములను [మ త్రిపదాధి కారములనుగూడ] విశాసన నిర్మాతలఉద్దేశ్యమని తలచబడుచున్నవానిని భగ్నముచేయుటకై తెలివితో నుపయోగించుచో ఆయాశను భగ్నము చేయవచ్చును- శాసన విరుద్ధముకానందునన్లే. అశాసనమును, దానినిర్మాతలు ఊహించియుండనివిధమున ఉపయోగించియు,వారి లనుకొనినవిధమున ఉపయోగించకయు ఇదిసాధించవచ్చును-

ప్రతిశాఖలోని ఖర్చుకుతగిన జమ ఉండితీరవలెను

ఇట్లు, వివ్యక్తకుఖర్చును మద్యపుపన్ను నుండి చెల్లించక, దానిఖర్చును అదివెళ్లదీసికొనునట్లు చేసి,వెంటనే మద్యపానమును నిషేధించవచ్చును- ఇదిఅల్పవిషయముగ దోచగలదు- అయినను ఇదిసంపూర్ణముగ సాధ్యమనియు, మంచియుక్తియుక్తమైనదనియు నావిశ్వాసము- కారాగారములను సంస్కరణాగారములుగను, పనిచేయుస్థలములుగను [వర్కుషాపులుగను] మార్చవచ్చును- అవిఖర్చుమాత్రము చేయునట్టియు, శిక్షలచే పీడించునట్టియు శాఖలుగనుండక దేని ఖర్చును అదివెళ్లదీసికొనునట్టి ప్రబోధశాఖలుగ నుండవలెను- "ఇర్విన్—గాంధి" సంధినను సరించి—ఇప్పుడాసంధిలో ఉప్పుకుసంబంధించిన షరతుమాత్రమే మిగిలియున్నది-ఉప్పు దరిద్రునికి డబ్బుపెట్టకొనకుండ దొరకునట్లు చేయవలెను- కానిఇప్పుడట్లులేదు- ఇప్పుడు అశనుపత్తము కాంగ్రెసురాష్ట్రములలోనైనను అట్లుచేయవచ్చును- అన్నిటికిని ఖద్దరుగుడ్డనేకొనవలెను- ఇప్పుడుదృష్టిని పట్టణములవైపుకంటె గ్రామములవైపు ఎక్కువగ మరలించవలెను- ఇది అక్కడనుంచి ఒకటిఇక్కడనుండి ఒకటిగ తీసికొనబడిన ఉదాహరణములు మాత్రమే- ఇవన్నియు శాసనసమ్మతమైనవే- అయినను వీటిలో నొకదానినైనను ఇంతవరకు ఆచరించుటకు ప్రయత్నము చేయబడియుండలేదు-

పరిపాలనాధికారుల నిరాడంబరత్వము, మితవ్యయము

ఇక మంత్రుల సొంతనడవడినిగూర్చి చెప్పెదను- కాంగ్రెసుమంత్రులెట్లు ప్రవర్తించవలెను? వారలప్రధానియగు కాంగ్రెసుఅధ్యక్షుడు మూడవతరగతిలో ప్రయాణము చేయును- మరి కాంగ్రెసుమంత్రులు మొదటితరగతిలో ప్రయాణము చేయుదురా? అధ్యక్షునికి ఒక మంచి ఖద్దరుధోవతియు, ఒకచొక్కాయును ఒకవేసుకోటు చాలును- మంత్రులకు పాశ్చాత్యపద్ధతులప్రకారము పాశ్చాత్యవేషమును,తత్ఖర్చును అవసరమా? పోయిన ౧౭ సంవత్సరములనుంచి కాంగ్రెసువారిలు నిరాడంబరత్వమువందు శిక్షణపొందియుండిరి- అనిరాడంబరత్వమును మంత్రులు తమరాష్ట్రముల పరిపాలనలోకూడ ప్రవేశపెట్టగలరని దేశీయులు ఆశపడగలరు- మంత్రులు అట్టినిరాడంబరత్వముచే సిగ్గుపడజాలరు-కానిచే గర్వపడగలరు. కోట్లకొలది జనులున్నదేశములోను మనది అతిదరిద్రదేశము- మనలో అనేకులు సగముపొట్టకు మాడుచున్నారు- అట్టిదేశముయొక్క ప్రతినిధులు వారలనెన్నుకొనినవారలకు ఏమాత్రము అనుగుణముకాని విధముగ వర్తించుటకు సాహసించజాలరు- ఆంగ్లేయులు మనదేశమునకు విజేతలుగను, పరిపాలకులుగను వచ్చుటచే నిస్సహాయులగు పరాజితులను ఏమాత్రము మనసులో నుంచుకొనక క్రొత్తజీవితవిధానము నేర్పరచిరి- మంత్రులు గవర్నరులు, సివిల్ సర్వీసు ఉద్యోగులను అనుసరించకయుండినచో వారలు కాంగ్రెసు ప్రకృతిని వారిలప్రకృతికినిగల గొప్పభేదమును స్పష్టముగ నిరూపించిన వారలగుదురు- నిజమే! వారలకును మనకును సరిక్రొత్తగా గలోకముకలుగల తారతమ్యమున్నది-

* * * *

(౧౦ వ పేజి చూడుము)

కాంగ్రెసు మంత్రులకు గాంధిమహాత్ముని ఉపదేశములు

(౯ వ పేజీ తరువాయి)

౧౯-౨౦ మంది తమకు సాంప్రదాయముగవచ్చుచున్న నిరాడంబరత్వమును, మితవ్యయమును కాంగ్రెసుమంత్రులు వదలక అనుసరించుచో, వారలు నెలకొలది రూపాయీలను మిగిలించి, దరిద్రులకుతోడ్పడి-బహుశా సివిల్ సర్వీసు ఉద్యోగుల ప్రకృతిలోగూడ మార్పు తేగలరు- నిరాడంబరత్వమనగా వికారవేషము కాదని నేను చెప్పవలసినపనియే లేదు- నిరాడంబరత్వమునందు ఒకసొంపు, ఒకకళగలదు- పరిశుభ్రముగను, గంభీరముగను నుండుటకు ధనము కర్కరలేదు- ఆడంబరము, ఆట్టహాసము-ఇవి పలుమారు నీచములుగ కనిపించుచుండును-

ప్రజలకోరికలను తీర్చుటకు ఈశాసనము ఎంతమాత్రము చాలదనుకొని తాము దానిని నిర్మూలించ కృతనిశ్చయులమై యున్నామని చూపుటకుమును అట్టి నిరాడంబరమైనపని జరుగవలెను-

హిందూ ముసల్మానుభేదము పోవలెను

ఇంగ్లీషువారల పత్రికలు భారత దేశమును హిందూ ముసల్మానులమధ్య విభాగించుటకై ఎంతశ్రమపడుచున్నవి- కాంగ్రెసు వారికి అధిక్యతవచ్చిన రాష్ట్రములు హిందూరాష్ట్రములనియు, తక్కినవియున్ను ముసల్మాను రాష్ట్రములనియు పేర్లుపెట్టబడినవి- ఇది తప్పు నిరూపించేయవచ్చునను భయమే వారికిలేదు- నా యాశయంతయు ఏమన, ఆయారురాష్ట్రముల లోని మంత్రులు ఆ అనుమానము కట్టి యవకాశము లేకుండునట్లు పరిపాలన నిర్వహించవలెను- వారలుతమకు హిందూముసల్మాను భేదముగాని, క్రైస్తవసిక్కు-పార్సీలను భేదముగాని తెలియదని తమము సర్వమతసోదరులకు వ్యక్తముకలిగించవలెను- ఇట్లే హిందువులలోనే ఉచ్చవర్ణస్థులనియు నీచవర్ణులనియు భేదమునుగూడ వారలు పాటించరాదు- వారలు చేయు ప్రతిపనిలోను తమకు అందరును ఒకేరీతిగ దేశీయులనియు, ఉచ్చనీచభేదములు లేవనియు నిరూపించవలెను. దారిద్ర్యము, శీతోష్ణములు అందరికిని సమానములే- ముఖ్యసమస్యలైనతేగలవో అవి అందరికిని సమానములే-క్రియనుఒట్టిచూచినవో అంగ్లేయపద్ధతికంటె మనపద్ధతి సంపూర్ణముగ భిన్నమైయున్నను, అరెండుపక్షముల ప్రతినిధులును మానవజాతికి చెందినవారే- ఇదివరకెన్నడుగానిలేనట్లు వారలిద్దరు ఒకటిగ సాధగలరు- ఈశాసనమునకు మానవదృష్టితో నేను చేసిన వ్యాఖ్యానము సరియగునో, అరెండుపక్షములును ఒకటిగ తమతమ నాగరికత సంస్కారములతోను, అదర్శముల తోను ఒకరినొకరుమాన్చుటకై ఒకచోట కలియుచున్నారు- కార్పొరేషనులు నిర్జీవములు, కొయ్యలవంటివి, కాని వాటిని ఉపయోగించువారలుగాని, నడిపించువారలుగాని నిర్జీవులుగారుకదా! అంగ్లేయులు లేక అంగ్లేయప్రభుత్వమును పొందినభారతీయులు కాంగ్రెసుదృష్టితో భారతీయునిచూడగల్గుదురో, కాంగ్రెసు వారలు యుద్ధమునజయించినట్లే- ఇకనెత్తురుచుక్క రాలకుండ సంపూర్ణస్వాతంత్ర్యము రాగలదు- దౌర్జన్యరహితమైన మార్గమని నేను చెప్పునదిదియే- ఇదిపిచ్చివేషముగను, ఊహామాత్రముగను ఆచరణదూరముగను తుండవచ్చును, అయినను, కాంగ్రెసువారలును, తక్కినభారతీయులును, అంగ్లేయులును దీనిని తెలిసికొనుటమంచిది.

మంత్రిపదవుల స్వీకారోద్దేశ్యము

ఈమంత్రిపదాధికార స్వీకారము యొక్క ఉద్దేశ్యము ఏదో యొకవిధమున రాజ్యాంగశాసనమును అమలుజరిపించుటకాదు- కాంగ్రెసు తన సంపూర్ణస్వాతంత్ర్యలక్ష్యమును సాధించుటలో, ఇదిఒకపక్షమున రక్తప్రవాహపూర్ణమైన విప్లవమును తప్పించుటకును, ఇంకొకపక్షమున ఇదివరకెన్నడుగాని ప్రయత్నించనివిధమున జనసమూహశాసనోల్లంఘన పద్ధతిని తప్పించుటకును శ్రద్ధతో చేయబడు ప్రయత్నమని గ్రహింతురు. దీనిని ఆశీర్వదించుగాక!

అపూర్వ రైల్వేప్రమాదము

"హౌరాయక్స్ప్రెస్" రైలుబండి తలక్రిందులగుట

౧౦౬ మంది మరణించిరి—

—౧౦౦ మంది గాయపడిరి

౧౭ జూలైవాడు ఉదయము (తెల్లవారుజామున) ౪ గంటలకు పంజాబు "హౌరాయక్స్ప్రెసు" రైలుబడి పాట్నాకు ౧౬ మైళ్లదూరములోనున్న బిటాస్టేషనుచేరుచుండగా, యింజనుబండి రైలుపట్టాలుతొలగి క్రిందపడెను. దానితోటి ౪ ప్రయాణీకులపెట్టెలుకూడ తల్లక్రిందుగపడి తునాతునకలాయెను. పాట్నానుండియు దినాపూరునుండియు పలువురుపోయి ప్రయాణీకులను చేతులువిరిగినవారలను, కాళ్లువిరిగిన వారలను ఆస్పత్రులకుచేర్చుటలో తోడ్పడిరి. ఇంతవరకు ౧౦౬ మంది మరణించినట్లును, గాయపడినవారలసంఖ్య ౯౦కిని ౧౦౦కిని మధ్యనుండునట్లును తెలియుచున్నది. ఈరైల్వేనైను "ఈస్టిండియా రైల్వేవారిది. యూరపియనులకు, ఫస్టుక్లాసు వారలకు ఎట్టిప్రమాదములును జరుగలేదు. అందరును సురక్షితముగ బయటపడినారు" అని అసోసియేటెడు ప్రెస్సువిలేఖరి వ్రాయుచున్నాడు. ఈప్రమాదమునకు కారణము ఎవరికిని తెలియుటలేదు. కతములు, యింజనులు గజముల లోని దూరమునకు వెడజిమ్మబడి, ఒకపెట్టెపై ఒకపెట్టె వేగములోదూకిపోవుటచే ఇంత ప్రాణనష్టమయ్యెనని సూచించుచుండెను. ఇంతవరకు రైల్వేప్రమాదము ఇంతగొప్పది జరుగలేదనుకొనబడుచున్నది. ఇది ఇదివరకు వరదలచేతను, భూకంపములచేతను నష్టపడిన బీహారు రాష్ట్రముననే సంభవించుట బీహారుభూకంపమును జ్ఞప్తికితెచ్చుచున్నది.

ఇష్టాగోష్ఠి:—

—అంగీరసుడు

మదరాసు మంత్రివర్గము

మదరాసు కాంగ్రెసు మంత్రివర్గములో ఆంధ్రులు మువ్వురు—గౌరవనీయులు ప్రకాశం, గిరి, బెజవాడ గోపాలరెడ్డిగార్లు. తమిళులు అర్గురు, రాయలసీమకు ప్రాతినిధ్యము లేకపోవుట చాలా అకార్యంగకముగ నున్నది. "ఆంధ్రపత్రిక" యీవిషయమునుగురించి తీవ్రముగ వాదించుచూ కడప కోటిరెడ్డి (బొబ్బిల్లా- కడప) గారి నొకమంత్రిగా తీసికొనకపోవుట గొప్ప లోపమనెను. ఈ యభిప్రాయమునే "ప్రజాబంధు" "వాహిని" "ప్రజామిత్ర"మున్నగు తెలుగు వారపత్రికలు కూడ అసమ్మతిని తెలిపిరి. పూర్వాంధ్రులకును రాయలసీమవారికిని మధ్య అనుబంధము (Gulf) ను దూరము చేయుటకే యీత్తు ప్రధానమంత్రి రాజాజీవేసెనని చెప్పిరి. ఈసంగతిని ఒకించుక యోచింపకుండ పోనివ్వరాదు. ౧౯౩౫ ప్రాంతములో రాయలసీమలోని కొందరిని రాజగోపాలాచారి సత్యమూర్తిగార్లు లేవదీసి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమునుండి పశ్చిమాంధ్రమును వేరుచేయుటకై ఎత్తువేయించిరనియు, యీగూడుపుఠాణీ రహస్యమును ప్రకాశం సాంబమూర్తులు పట్టుకొనిరనియు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సమావేశము అందు చెప్పుకొనెడివారు. కాని ప్రకాశం సాంబమూర్తి గార్లు రాజాజీ సత్యమూర్తుల యాటను సాగనివ్వలేదు. ఇప్పుడు తిర్గి రాజాజీ క్రొత్త ఎత్తు వేసినాడు. కోటిరెడ్డిగారకన్న యుక్తములేనిచో సమర్థులైన మదనపల్లి టి.ఎన్. రామకృష్ణారెడ్డిగారులేరా? పైగా పార్లమెంటరీ కార్యదర్శులలోకూడ ఒక్కడును రాయలసీమవాడులేడు. ఈవిషయమై ఆంధ్రులకు పెద్ద అపకారము జరిగినదని నమ్మవలెను. మంత్రులలో ఆంధ్రులసంఖ్యకన్న; రాయలసీమవారికి మంత్రిత్వము యివ్వకపోవుటనుగూర్చి ఆంధ్రులు దీర్ఘముగ యోచింపదగినది. ఈ రాజధానిలో తెలుగుజిల్లాలు పన్నెండు. తమిళ జిల్లాలుపది. జనసంఖ్యలో ఆంధ్రరాష్ట్రమునుండి సభ్యులు ఎక్కువగా పోవుచున్నది, శాసనసభ్యుల సంఖ్య తమిళులసంఖ్యకన్న జాస్తియేకాని తమిళులు రాజాజీకి నాయకత్వమువచ్చుటచేత యిట్లు జరిగినది. ఇదివరలో డాక్టరు సుబ్బరాయన ప్రధానమంత్రిగానుండి ఆంధ్ర విశ్వవిద్యాలయములోనుండి దత్తమండలములను విభజించియుండెను. రాజాజీ మొదట్లోనే రాయలసీమను గణించి యుండలేదు. ముందుముందు పూర్వాదులెట్లుందురో చూచెదము.

* * * *

ఇంక శాసనసభా (మంత్రుల- పార్లమెంటరీ) కార్యదర్శులలో ఆంధ్రులు వల్లురు. అందు అయ్యదేవర కాళేశ్వరరావుపంతులు [బెజవాడ] గారు ప్రధాన [మంత్రివర్గ కార్యదర్శి. కాళేశ్వరరావుగారికి ఒకమంత్రిత్వము వచ్చియుండవలసినది. కాని అకారణమైనది. ప్రధాన శాసనసభా కార్యదర్శిత్వమైననూ ఆయన యంగీకరించుటతన ఆర్హతలకులోపమని వాయుద్దేశము. కాని రావుగారు అల్పసంతోషి.

ఏదైనాపదవియుండితీరాలనేవాంఛ ఒకటి వారిమనలో సదా బాధించుచుండును. ఆనుచేతకాబోలు ప్రధానమంత్రివద్దకదాయని [?] కార్యదర్శిత్వమును అంగీకరించిరి. రావుగారు మహాత్యాగి. బెజవాడ న్యాయవాదులలో నాయకుడుగా నుండేవారు. అనేకసార్లు కారాగారములకువెళ్లెను. సముద్రదేవ రచయిత, ఉపన్యాసకుడు. చాలకాలం రాష్ట్రీయ కాంగ్రెసు సంఘకార్యదర్శి. ఆంధ్రోద్యమునిన ఎన్ను—దగినవారు. ఈయన ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును గురించి ప్రధానమంత్రి సెట్లు సరిపరచుకొనునో!

తెన్నేటి విశ్వనాథం పంతులుగారు విశాఖపట్టణంజిల్లా వాయుకుడు. అడ్వకేటు. అనేకసార్లు కారాగారములకు వెళ్లియుండెను. డాక్టరు పట్టాభిగారి ననుకరిస్తూయుంటారు. చురుకైనవాడు. అఖిలభారత కాంగ్రెసు సభలలో తీర్మానములపై చర్చచేయు ఆంధ్రయువకుడు. గుంటూరు ప్రథమ ఆంధ్రరాష్ట్రీయ సామ్యవాద మహాసభ కధ్యక్షతవహించెను. గౌ॥ ప్రకాశం గారికి చక్కనిసలహాలనిచ్చుచు చెన్నపురాష్ట్రమును వ్యవహరింపగల రాజనీతిజ్ఞుడు. విశ్వనాథం పంతులు తనసామర్థ్యమును ప్రకటించుసమయము చిక్కినది.

* * * *

మాగంటి బాపినీడు గారు [ఏలూరు] అమెరికాలో వ్యవసాయములో పట్టభద్రుడయ్యెను. ౧౯౨౦నుండి కాంగ్రెసులోనుండి శ్రమలు పడియుండెను. ఆంధ్రరాష్ట్ర హరిజన సేవక సంఘ కార్యదర్శి. ఏకార్యమైననూ పట్టుదలతో నిర్వహించు సార్యవాది. ఆంధ్రవిశ్వవిద్యాలయసెనేటుసభలో సభ్యుడు. మంచి యువోత్సాహవంతుడు. ఇతడు గౌ.ఎస్. రామనాథన్ గారికి ప్రచురణశాఖా కార్యదర్శిగా ఏర్పడినారు.

* * * *

బయ్యా సూర్యనారాయణమూర్తి బి.ఎ.బి.ఇ.డి గారు తూర్పుగోదావరి జిల్లావారు. హరిజనవాయకుడు. గొప్ప కాంగ్రెసు అభిమాని. ఇట్టివిద్యావంతుడైన హరిజనునికి మంత్రిత్వము విధిగా లభించియుండవలసినది! కాని రాజగోపాలాచారిగారి తమిళాభిమానముచేత గా౹ మునిస్వామిపిళ్లె అదృష్టవంతుడాయెను. యువకుడగు సూర్యనారాయణమూర్తి, సర్వసమర్థుడైన గౌ॥ గిరిగారివద్ద కార్యదర్శిగా తరిఫీదై అభివృద్ధిలోనికిరాగలడని విశ్వసించవచ్చును.

* * * *

పర్యవసానములో కోటిరెడ్డి, బయ్యా సూర్యనారాయణమూర్తి గార్లకు మంత్రిత్వమివ్వకుండుటలో రాజగోపాలాచారిగారు ఆంధ్రులకు అన్యాయముచేసిరని చెప్పక తప్పదు.

—

The best medium for reaching 7 million Andhras of the State Advertise in Golconda Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు.

నిజాంరాష్ట్రపు , ఏనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకవృద్ధికి సాధనము! గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 12. | Mondy 26—7—1937 | No. 23

మన త్రాగుబోతు తనము

ఎ.బి. సర్వారెడ్డి, గారుబి. ఏ.

కొంతకాలముకు పూర్వము శ్రీ కేశవఅయ్యంగారుగారు ప్రభుత్వాజ్ఞచే హైద్రాబాదురాష్ట్ర ఆర్థికవిచారణచేసి గ్రంథము ప్రకటించెను. అందు హైద్రాబాదు ఆంధ్రులగురించి యిట్లు గలదు.

“నిజామాంధ్రులకు ఎక్కువ విద్యాప్రచారము అవసరము. వీరు దుర్బలులు, త్రాగుబోతులు, సంపూర్ణముగ ఆత్మగౌరవములేని వారు.”

పైవాక్యములు చదివిన ప్రతి ఆంధ్రసోదరునికి కడుపు మండకమానదు. కాని సత్యాసత్యములు విచారించి తక్కిన ఏవిషయములు అంతే నిజముగాకపోయినను మనము మాత్రము తదితర హైద్రాబాదురాష్ట్రవాస్తవ్యులకన్న ఎక్కువ త్రాగుబోతులమనియే చెప్పవలసియున్నది.

౧౯౩౦ సంవత్సరపు జనాభానుబట్టి మన రాష్ట్రప్రజలసంఖ్య సుమారు ౧౪ కోటి. అందులో సుమారు నూటికి ౪౫ మందిమాత్రమే ఆంధ్రులు. కాని మనఆంధ్రజిల్లాలలోని ఆదాయము మాలోచనీయము. ౧౩౩౮ ఫసలీ అనగా ౧౯౩౫వ సంవత్సరముయొక్క అబ్కారీరిపోర్టు ప్రకారం మనరాష్ట్రమున మొత్తము అబ్కారీ ఆదాయము ౧,౮౭,౪౩ ౬౩౫ రూపాయలు. అందులో కేవలము కల్లువలన ఆదాయము ౧,౦౮,౧౬,౩౩౬ రూపాయలు. తక్కినవి మత్తుపదార్థములఆదాయము ౭౯-౨౭-౨౯౯ రూపాయలు. ఇందులో సుమారు ౭౯౩౫౫౨ రూపాయలు కేవలము కల్లువలననే ఆంధ్రజిల్లాలనుండి రాబడివచ్చుచున్నది. అనగా మనవారు నూటికి ౯౦ రూపాయలు కల్లుత్రాగి ప్రభుత్వమునకెటుల చెల్లించుచున్నది, క్రిందిసంఖ్యలు జూచినబోధపడగలదు.

మెదకు	౧౧,౯౭,౮౩౮
నిజామాబాదు	౮,౫౦,౨౧౬
మహబూబునగరం	౭,౭౬,౭౦౧
నల్లగొండ	౧౦,౧౨,౦౭౩
వరంగలు	౯,౨౬,౮౧౯
కరీంనగరము	౧౩,౩౭,౩౭౭
ఆదిలాబాదు	౧,౮౩,౩౯౨
హైద్రాబాదు	౧౫,౩౨,౦౮౭
సికింద్రాబాదు	౧౧,౧౪,౪౪౦
మొత్తము	౭౯,౮౩,౫౫౨

సూచనః— ఇంకను నేను రాయచూరుజిల్లాలోని అలంపూరుతాలూకాను గద్వాలసంస్థానమును వదలిపెట్టినాను. హైద్రాబాదు సికింద్రాబాదునగరములు కేవలము ఆంధ్రనగరములు కానట్టి వానిని ఇందుపొందుపరచితిని,

అయినమనవారు చాలాచౌకగాదొరకు కల్లుమాత్రమే ఎక్కువగాత్రాగెదరు. తదితరమత్తుపదార్థములు ఎక్కువగా వాడరను మాటలేదందు మనవారుదానిలోసహిత మగ్రతాంబూలము చే బుచ్చుకొనుచున్నారనుట నిశ్చయము. తదితరమత్తుపదార్థములరాబడి ౭౯-౨౩-౨౯౯ రూపాయలు. అందులో కేవలము ఆంధ్రజిల్లాలరాబడి ౫౩,౭౨,౦౯౬ రూపాయలు. అనగా ౧౦౦లో ౬౮రూపాయలు ఈరాబడి నివ్వాపవిస్తగళ్లిరేజిల్లావారిగా నివ్వకపోయిన సుకులను లవారిగా క్రిందిసంఖ్యలగమనించుడు.

రాబడి

సారాయి	౪౫,౧౭,౯౭౩
విస్కీ, బ్రాండీ-తదితర విలాయతి మద్యములు	౧,౩౭,౩౭౧
నల్లమందు	౩,౯౧,౯౫౧
గంజాయి మొదలగు మత్తుపదార్థములు	౩,౨౨,౩౩౩
	౫౩,౭౨,౦౯౬

త్రాగుబోతు తనము

రాష్ట్రీయుల

కేవలము కల్లువలన:	రు	1,08 16,336
ఇతరములవలన:	రు	79,27,299
మొత్తము	రు	1,87,43,635

ఆంధ్రుల

కేవలము కల్లువలన:	రు	89,73,552
ఇతరములవలన:	రు	53 72,096
మొత్తము	రు	1,43,45,648

అనగా కల్లుత్రాగి చెల్లించునది నూటికి 90.

ఇతరములవలన నూటికి 68.

జనాభా

మొత్తము రాష్ట్రము ౧౪ కోటి
ఆంధ్రులు ౭౦ లక్షలు

అనగా

నూటికి ౪౫

“నిజామాంధ్రులు దుర్బలులు మూఢులు, విద్యావసరము లెక్కువగలిగినవారు. త్రాగుబోతులు. ఆత్మగౌరవహీనులు.”

ఆంధ్రమహాసభవా రాలోచించరా?

కాబట్టి మొత్తము అబ్కారీశాఖవారికి ఆంధ్రజిల్లాలనుండు రాబడి

౫౩,౭౨,౦౯౬
౭౯,౮౩,౫౫౨
౧,౪౩,౪౫,౬౪౮

అనగామనము ఆదాయమునందు ౧౦౦కి ౭౭ రూపాయలు చెల్లించుచున్నాము. చూచితిరా!

ఆంధ్రసోదరులారా! మనమునూటికి ౪౫ మందిమాత్రమే; కానిమనము త్రాగుబోతులమగుటకు సాక్ష్యముగా నూటికి ౭౭ రూపాయలు చెల్లించుటబట్టి కేశవఅయ్యంగారు వ్రాసినవిషయములు అసత్యములనుటకు సాధ్యమగునా?

ఇప్పుడు “ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధి” కొరకు బయలుదేరియున్న ఆంధ్రమహాసభయొక్క కర్తవ్యమేమి? ఈదురాచారమును నిర్మూలించుటకు మహాసభవారు శాంతియుతముగ ఆంధ్రమహాసభయొక్క స్థాయిసంఘమువారు ఒక ఉపసంఘమును ఏర్పాటు చేయుట యత్యవసరము. తక్కుంగా మద్యపానదురాచారమును రూపుమాపుటకొరకై ప్రత్యేకప్రచారమును జరుపవలయును. ఇందుకై సర్కారువారుకూడ సహకరించవలెను. ప్రభుత్వమువారుకూడ దురాచారమును రూపుమాపుటకు ఒకమద్యపాన నిషేధసంఘమును స్థాపించుటయేగాక ప్రచారమొనర్చుచుండుటచే అడ్డంకులు కలుగకుండును. వెంటనే మొదటికి తగుచర్యపుచ్చుకొనుట ముఖ్య కర్తవ్యము.

అశ్రుతర్పణ

కార్యదర్శి భారత యువజన సంఘం

కాశపల్లిస్టేషన్.

అయ్యా! తాము ది. ౬-౪-౩౭ తేదీన వ్రాసిన పత్రమందినది. వరంగలుజిల్లా హరిజనసేవక సంఘాధ్యక్షులగు శ్రీయుత పర్సా సీతారామచంద్రరావుగారు హత్యవలన దివంగతులయిరని చదువుటకు చాలా విచారముగనున్నది, పరమేశ్వరుడు వారిఆత్మకు శాంతి నొసంగుగాక! హత్యావివరములను మహాత్మాగాంధి వరంగా నాకు ముట్టునటుల వార్తను తెలియపరచగలరు.

[సం] ఎ. వి. ఠక్కర్.

ప్రధాన కార్యదర్శి, అఖలభారత హరిజన సేవకసంఘం (ఢిల్లీ)

అయ్యా! తాముప్రకటించినలేఖ గోలకొండపత్రికలోనిది నాసందేహము బాపినది. శ్రీయుత పర్సా సీతారామచంద్రరావుగారికట్టి అకాలమరణమునకు గురియగుట మిక్కిలి విచారకరము. వీరికుటుంబమునకును ముఖ్యముగ విద్యవల్ల పిలుచుచున్న వీరిసోదరులకును నాహార్దికమయిన విచారమును సానుభూతిని తెలిపినచో కృతజ్ఞుడను.

[సం] రావి, నారాయణరెడ్డి,

హైద్రాబాదు హరిజనసేవక సంఘాధ్యక్షుడు.

మిత్రవర్యా! తాము ది. ౭-౪-౩౭ తేదీన వ్రాసినవుత్తర మందినది. శ్రీయుత పర్సా సీతారామచంద్రరావుగారి అకాలమరణము చాల విచారకరము. వారు యువజనులలో నూతనోత్సాహము కలిగించి గొప్పసేవ చేసిరి. ముందు ఎంతో సేవచేయగలరని ఆశ కలిగించిరి. ఖమ్మంలో జరిగిన ఆంధ్రమహాసభా సందర్భమున వారు సంఘము పక్షమున సమాచారములతో వారు దయచేసి మహాసభకు చాలా తోడ్పడిరి. అట్టివారు యుక్తవయసులో చనిపోవుట దేశమునకు దురదృష్టకరము. అట్టి వారి ఆత్మకు శాంతి కలుగుగాక!

[సం] మాడపాటి హనుమంతరావు కుంటలుంధ, హైద్రాబాదు దక్కన్.

మాచందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను,

నో:— చందానంబరు తమకుపంపుపత్రికపైనే యుండును.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K: Balakrishna Reddy